ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, జనవరి 10, 2026 | సంపుటి - 22 | సంచిక 109 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

- ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్, నినాదం:**

కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారదం

2



# ప్రాజెక్టులకు అడ్డుపడకండి

## కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం

### వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ సూచన

- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభించిన రేవంత్
- గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ
- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్ ప్యూర్ రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 9 (నినాదం):**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు.

2





## నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్‌ది కపట ప్రేమే

- మీ మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది
- అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా...?
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

**హైదరాబాద్, జనవరి 9 (నినాదం):**

'నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు.

➤ అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్లు నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా...? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా...? ▸▸తరువాయి 2లో..



## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మున్సిపాలిటీల అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది
- రూ. 3.17 కోట్ల పనుల శంకుస్థాపనలో మంత్రి వ్యాఖ్యలు
- గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం
- క్రీడలను తిలకించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, జనవరి 9 (నినాదం):**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 3.17 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లెందు మున్సిపాలిటీకి మహర్దశ పడుతుందని, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని" పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణంలోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## వన దేవతల కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

- చరిత్రలో ప్రత్యేక మైలురాయి మేడారం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- సీఎం చేతుల మీదుగా 19న గద్దెల పునరుద్ధరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు)(నినాదం):**

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని, గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని, ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరలో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు.

▸▸తరువాయి 2లో..

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి



**నల్లగొండ,జనవరి 9(నినాదం):**

2

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు.

### గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా

## సస్యశ్యామలం నా కోరిక

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- వ్యవసాయ రంగంలో దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం ఉండాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి
- పనులు ఆలస్యంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి సీరియస్

2



## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

### పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

**రాయ్‌పూర్, నినాదం:**

2

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు.




## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు



2

## జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం
- యధావిధిగా ఫిబ్రవరి1ననే బడ్జెట్ ప్రసంగం

# ప్రాజెక్టులకు అడ్డు పడకండి

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 9 (నినాదం) :**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు.



## గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీ పడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్య పూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర పరిశ్రమలు & ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, టీజీ ఐఐసీ ఛైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లు పట్నం సునీత మహేందర్ రెడ్డి, తీగల అనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, టిజిఐఐసి వైస్ ఎండి శశాంక (ఐఏఎస్), డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనావాజ్ ఖాసీం, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.




# వన దేవతల కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యంతో పులకరిస్తారని పేర్కొన్నారు. ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

**ముఖ్యమంత్రి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరన**

ఈ నెల 19న ఉదయం 7 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఇందుకోసం 18న సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, నినాదం:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడిరచారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడిరది. దీంతో ఆదివారమైెఆ బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం నా కోరిక

**దమ్మపేట, జనవరి 9(నినాదం):**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి శుక్రవారం అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన రైతు మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటుచేసిన పకృతి వ్యవసాయ పరికరాలను స్టాల్స్ ను పరిశీలించారు. వ్యవసాయ రైతులకు ఉత్పాదకతను పెంచే విధంగా రాయితీపై యంత్రాలను ప్రభుత్వం అందిస్తోందని రైతులు వినియోగించుకోని అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కళాశాలలో సిసి రోడ్లు నిర్మాణం, బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం దమ్మపేట మండలంలోని గుండుగులపల్లి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు.

దమ్మపేట మండలంలోని గండగులపల్లి గ్రామంలో జరుగుతున్న సీతారామ ఎత్తిపోతల పనులను మంత్రులు, ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించారు. అనంతరం నాల్గవ పంప్ హౌస్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతున్న రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలంగా చూడడమే నా కోరికని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో డిస్ట్రి బ్యాటరీ కెనాల్స్ డిపిఆర్ లేదని తమ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసామని పేర్కొన్నారు. నాల్గవ పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు అందుతాయన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని, సన్న కారు రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమల్లోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.



**పనుల ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్..**

గండుగులపల్లిలోని జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులను కాంట్రాక్టర్లను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మూడు నాలుగు నెలల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఆయా శాఖల అధికారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పట్ల 'బీఆర్‌ఎస్'ది కపట ప్రేమే

➤ అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా...? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో!

➤ టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే... కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా?

➤ గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు...?

➤ మేము అధికారంలోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్'గా తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి.... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు.

➤ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే... మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా...? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా...? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్.

➤➤ నిరుద్యోగ సోదరులకు విన్నపం....

➤ నేను శాసనమండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ... నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం.

➤ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే... మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగంలోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

➤ 'జాబ్ క్యాలెండర్' విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం.

➤ నేను ఒక్కటే చెబుతున్నా.... మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది. మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఊబిలో చిక్కి... వారి రాజకీయ క్రీనీడలో భాగస్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది.

# అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

తిరువనంతపురం :

కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు. 'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడిరచను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. ఇండియా`చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇల్లెందును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం

కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న 69వ SGF అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలలో భాగంగా శుక్రవారం మూడో రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు హోరాహోరీగా తలపడగా, క్రీడలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడో రోజు క్రీడల్లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జాతీయ కబడ్డీ పోటీలను వీక్షించేందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో మంత్రికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్తో కలిసి కబడ్డీ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, "కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం క్రీడాకారుల జీవితంలో కీలకమైన మలుపు. గెలుపు, ఓటమి రెండింటినీ సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి" అని సూచించారు.అలాగే, "మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఈ నెల 7వ తేదీన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించడం గర్వకారణం. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాల నుంచి 384 మంది క్రీడాకారులు, 74 మంది కోచ్‌లు, జడ్జీలు పాల్గొనడం ఈ పోటీల ప్రాధాన్యతను చాటుతోంది" అని మంత్రి తెలిపారు. ఈ పోటీలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగాన్ని, క్రీడా శాఖ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "పినపాక నియోజకవర్గంలోని ఏడూళ్ల బయ్యారం వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో జాతీయస్థాయి క్రీడా పోటీల నిర్వహణ ఒక చారిత్రక ఘట్టం. ఈ పోటీల ద్వారా గ్రామీణ, గిరిజన యువతలో క్రీడలపై ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఇలాంటి జాతీయస్థాయి పోటీలు మన ప్రాంతానికి వచ్చాయి" అని తెలిపారు. అలాగే, "ఈ కబడ్డీ పోటీలు స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి ఎదుగుతారని ఆశిస్తున్నాను" అని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,"జాతీయస్థాయి క్రీడా పోటీలను మారుమూల గిరిజన ప్రాంతంలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా, అన్ని శాఖల సమన్వయంతో సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నాం. క్రీడాకారుల భద్రత, వసతి, భోజనం, వైద్య సదుపాయాలు సహా అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి , సర్పంచ్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ

10 జనవరి 2026


## రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు

### నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేత



**నల్లబెల్లి, జనవరి 9(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మూడు చెక్కలపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ శుక్రవారం నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సుమారు 2000 జనాభా ఉన్న మూడు చెక్కలపల్లి గ్రామం నుంచి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు విద్యా, ఉపాధి అవసరాల కోసం పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. గ్రామానికి సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తూ ప్రజలు ఆర్థికంగా, సమయపరంగా తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు సకాలంలో వరంగల్ వంటి పట్టణాలకు చేరుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు చెక్కలపల్లి గ్రామం మీదుగానే మాన్సింగ్ తండా, చంద్రు తండా, కోడిసెలకుంట తండా, గుర్తుర్ తండా ప్రజలు నర్సంపేటకు వెళ్లాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అందరి సౌకర్యార్థం ఉదయం 7 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు, సాయంత్రం 5 గంటలకు మూడు ట్రిప్పులుగా ఆర్టీసీ బస్సు సర్వీసు నడపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నెహ్రూజి, లంబాడి హక్కుల పోరాట సమితి నల్లబెల్లి మండల అధ్యక్షుడు దారావత్ బోజ్యా నాయక్, సపావట్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు లక్ష్యంగా ప్రచార యాత్ర

### తెలుగు రాష్ట్రాలలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి సుఫల యాత్ర

### 20 నుంచి భక్తరామదాసు జన్మస్థలం నుంచి ప్రారంభం


### సిద్ధార్థ యోగ విద్యాలయం, ప్రకృతి వైద్యులు డాక్టర్ రామచంద్రావు



**పాలేరు జనవరి 09( నినాదం)**

ఆరోగ్య వంతమైన సమాజం కోసం శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్స్వామి,సుఫల యాత్రను రామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు సిద్ధార్థ యోగ విద్యాలయం ప్రకృతి వైద్యులు డాక్టర్.రామచంద్రరావు పేర్కొన్నారు.స్థానిక యోగ విద్యాలయం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో సుఫల ప్రచార పాదయాత్ర ను చేపట్టనున్నట్లు తెలిపారు.రైతులు.ప్రజల సంక్షమం. ఆరోగ్యవంతమైన సమాజం కోసం,కాలుష్య రహిత సారవంతమైన భూమిని బాగు,చేసుకోవాలని ఆయన చెప్పారు.దీని వలన మంచి పంటలు పండి ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని అన్నారు.భూమి బాగుండాలి.పంట బాగుండాలి.రైతు బాగుండాలి.అవి తిన్న ప్రజా సమూహాలు బాగుండాలనే లక్ష్యంతో ఏపీ,తెలంగాణ లో చిన్న జీయర్ స్వామి సుఫలా యాత్ర చేపట్టారని తెలిపారు.రైతుల సంక్షమం కోసం సాగిస్తున్న ఆరోగ్య వ్యవసాయ ఉద్యమంగా ఆయన చెప్పారు.ఈ యాత్ర పరమ భక్తగ్రేసరుడు,( కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు.20 వ తేదిన విద్యాలయంలో పాతకాలపు సాంప్రాదాయపు వ్యవసాయ పరికరాలు ప్రదర్శన,ప్రకృతి ప్రసాదించిన దివ్య ఔషదాలైన దేశవాళీ 150 రకాల పప్పు దినుసులు, 12 రకాల వరి బియ్యం,50 రకాల చేతి వృత్తుల కళారూపాల ప్రదర్శన,250 రకాల ఔషధ మొక్కల ప్రదర్శన ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం భక్తరామదాసు ధ్యాన మందిరం వరకు పాదయాత్రతో వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారని తెలిపారు.ఈ యాత్ర లో అందరూ భాగస్వామ్యులై విజయవంతం చేయాలని కోరారు.ఈ విలేకర్ల సమావేశంలో అర్చక సంఘం జిల్లా నాయకులు తుపురాణి మధుసూదవాచార్యులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**పాలేరు జనవరి 09( నినాదం)**

పాలేరు మాజీ ఎమ్మెల్యే, కందాళ ఉపేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తి మార్గంలో గడిపారు.శుక్రవారం ఉదయం ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రమైన మైసమ్మ గుడి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కందాళ దంపతులు అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తనపై ఎనలేని ప్రేమను చూపిస్తున్న నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.పాలేరు గడ్డపై పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలని తాను అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు, ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ తాగునీటి ఇబ్బందులకు చెక్

### పాడైన బోరింగ్ రిపేర్ చేపించిన సర్పంచ్ పల్నాటి మూర్తి

**నల్లబెల్లి, జనవరి 9 (నినాదం):**

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కన్నరావుపేట గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తాగునీటి సమస్యకు గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తి చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలోని బీసీ కాలనీ పరిసరాల్లో గత కొన్ని సంవత్సరాలుగా పాడై పనిచేయని బోరింగ్‌ను ఇటీవల పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బీసీ కాలనీలో బోరింగ్ పనిచేయకపోవడంతో కాలనీ వాసులు తాగునీటి కోసం. వేసవి కాలంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. నీటి కొరత కారణంగా రోజువారీ అవసరాలు తీరక ఇబ్బందులు పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి రావడంతో వెంటనే సంబంధిత అధికారులతో సంప్రదించి మరమ్మతు పనులు ప్రారంభింపజేశారు. సర్పంచ్ పల్నాటి మూర్తి పర్యవేక్షణలో బోరింగ్‌కు సంబంధించిన మోటారు, పైపులైన్ తదితర పరికరాలను మరమ్మతు చేయడంతో పాటు అవసరమైన భాగాలను మార్చారు. రిపేర్ అనంతరం బోరింగ్ నుంచి నీరు సక్రమంగా రావడంతో బీసీ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ పల్నాటి మూర్తి చర్యలపై గ్రామస్థులు



హర్షం వ్యక్తం చేశారు. ప్రజల మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. భవిష్యత్తులో గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని కూడా ఆయన వెల్లడించారు.

# పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండ

- ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ కొండంత భరోసా..
- రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్యా పూర్ణ
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.. పాల్గొన్న లావుడ్యా పూర్ణ

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి09(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు, ఆపదలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం కోసం ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం, సీఎం రిలీఫ్ ఫండ్ కింద నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం కొత్తగూడెం క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై, అర్హత సాధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్యా పూర్ణ మాట్లాడుతూఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ.. పేదరికం కారణంగా ఆడపిల్లల వివాహాల్లో కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఒత్తిడిని తగ్గించేందుకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం వేలాది కుటుంబాలకు ఆశాజ్యోతిగా మారిందని తెలిపారు. అనారోగ్య సమస్యలతో మదనపడుతున్న వారికి వైద్యం చేయించుకునేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి రావడం వల్ల సమాజంలో సామాజిక భద్రత మరింత బలపడుతోందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రతి అర్హత కుటుంబానికి సంక్షమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన సర్పంచ్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు భీమా, వంటి పథకాలు గ్రామ ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువస్తున్నాయని వివరించారు. మహిళల సాధికారతే అభివృద్ధికి పునాది అని పేర్కొన్న ఆయన, మహిళల గౌరవం, భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రశంసనీయం అని అన్నారు. రేగళ్ల పెద్దతండా గ్రామాభివృద్ధి తమ



ప్రధాన ధ్యేయమని స్పష్టం చేసిన సర్పంచ్ లావుడ్యా పూర్ణ, గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై నిరంతరం దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి వాస్తవంగా అందేలా అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో ఉపశమనంగా మారిందని తెలిపారు. ఇలాంటి సంక్షమ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, గ్రామ స్థాయిలో చురుకైన పాత్ర పోషిస్తున్న సర్పంచ్ లావుడ్యా పూర్ణకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



- బిఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు

**నర్సంపేట జనవరి9 (నినాదం) :**

కార్మిక వర్గానికి గుదిబండగా మారిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బిఆర్ టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. బిఆర్ టియు జిల్లా కార్యవర్గ సమావేశం హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ లో కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గోనెయువరాజు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా 42 రకాల కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులుగా తీసుకోవచ్చి పార్లమెంట్లో బిల్లు పెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న భారత కార్మిక వర్గం సంఘటితమై ఆందోళన పోరాటాలు చేస్తున్నాయని అందులో భాగమే తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉమ్మడి జిల్లాల వారిగా రౌండ్ టేబుల్ సమావేశాలు జిల్లా సదస్సులు నిర్వహించి కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఈనెల 11న హన్మకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును ఏర్పాటు చేస్తున్నామని పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాలకు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లలిత, సంధ్య మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుల రాజు హమాలి యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ నాయకులు అన్నం రాజు గాండ్ల రాముల యారా చంద్రమౌళి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చైనా మాంజా విక్రయిస్తే కఠినచర్యలు

- ఎస్సై ఉదయ్ కుమార్

**వెల్గటూర్,జనవరి09(నినాదం):** ప్రజల ప్రాణాలకు అత్యంత హాని కలిగించే నిషేధిత చైనా మాంజాను విక్రయిస్తే కఠినచర్యలుంటాయని స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ ఉదయ్ కుమార్ తన సిబ్బంది తో కలిసి నిషేధిత చైనా మాంజా విక్రయాలపై పలు దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు,తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైనా మాంజా వల్ల తీవ్ర ప్రమాదాలు జరుగుతాయని,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు,చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని



వీటి విక్రయాలను జరపకూడదని హెచ్చరించారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా,నిల్వ ఉంచినా లేదా రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. తనిఖీలలో సిబ్బంది ఏ ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్ నరేష్,రత్న సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి సాధ్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 09 (నినాదం):** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దినేష్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో జూ=,ాణఖీ గ్రాంట్ల నుండి సుమారు ఒక కోటి యాభై లక్షల రూపాయలు వరకు వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు నిధులను మంజూరు చేయించామని తెలిపారు. కుల సంఘాల తరపున మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అదే విధంగా మంత్రి స్వంత నిధుల నుండి కొంత , జూ= గ్రాంట్ నుండి 50 లక్షల రూపాయలు,SDF నుండి సుమారు కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గత రెండు సంవత్సరాల కాలంలో TUFIDC నిధుల నుండి సుమారు 12 కోట్ల రూపాయలు వ్యయంతో పట్టణంలోని వివిధ వార్డులో రోడ్డు నిర్మాణాలతో సహా డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేసామని తెలిపారు. ఆయా నిర్మాణ పనులు కూడా చివరి దశలో ఉన్నాయని త్వరలోనే పనులు పూర్తవుతాయని తెలిపారు. పట్టణంలో ఎక్స్టెన్షన్ ఆఫ్ కరెంట్ పోల్స్ కోసం సుమారు 4 కోట్ల రూపాయలను ధర్మపురి పట్టణ అభివృద్ధి కోసం 15 కోట్ల రూపాయలు కేటాయించామని వివరించారు. వాటికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కూడా త్వరలోనే పూర్తి అవుతుందని , 28 లక్షల రూపాయల వ్యయంతో కేవలం పట్టణంలోనే 150 కరెంట్ పోల్స్ వేయడం జరిగింది అన్నారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతో ఇందుస్తాన్ ఏరోనాటికల్ సంస్థ ధర్మపురిలో పర్యటించాని , డిగ్రీ కళాశాలను నిర్మించడానికి వారు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు 17 కోట్ల రూపాయలు నిధుల విడుదలకు కూడా మంత్రి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. రానున్న పుష్కరాలకు కూడా ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయుటకు ఇప్పటికే మంత్రి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారని చెప్పారు. పట్టణంలో ఉన్న ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంలో అమృత్ పథకం 2.0 కింద పనులు చేపట్టడం జరిగిందన్నారు. ధర్మపురి ప్రజలకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే విధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

శనివారం, తెలంగాణ
10 జనవరి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## క్రీడలతో నూతనోత్తేజం

### కడ్తాల్ మాజీ జెడ్పీటీసి దశరథ్ నాయక్



**మహేశ్వరం జనవరి 9 (నినాదం)**
కడ్తాల్ మండల కేంద్రంలోని సలార్పూర్ గ్రామం అదేవిధంగా రేఖ్య తండా లో స్దానిక సర్పంచులు ప్రియా రమేష్ నాయక్ లక్ష్మీబాయి శ్రీధర్ నాయక్ తో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కడ్తాల్ మాజీ జడ్పీటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్.క్రీడాకారులతో పరిచయం చేసుకొని టాస్ వేయడం జరిగింది.క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సరదాగా బ్యాటింగ్ చేసిన కడ్తాల్ జడ్పీటిసి దశరథ్ నాయక్.ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని తద్వారా యువత ఆరోగ్యంగా ఉండగలుగుతారని యువత క్రీడలపై దృష్టి సరించాలన్నారు.యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్ ఎంతో దోహదపడతాయని క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేశ్వరి కుమార్ దేవ్ నాయక్ మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ వార్డు సభ్యులు జైపాల్ మల్లేష్ రమేష్ శ్రీశైలం నాయకులు హనుమంతు కోటియా కృష్ణ సంతోష్ అంజద్ తస్లీమ్ దాస్య అనిల్ గోపాల్ సిలారి రాజు శీను వినోద్ రవికుమార్ అనిల్ మల్లేష్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వెల్గటూర్,జనవరి09(నినాదం):** ఎండపల్లి మండలంలోని గుల్లకోట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలుగువారి అతిపెద్ద పండుగ అయిన సంక్రాంతిని పంటకోత తర్వాత చేసుకుంటారని,అందమైన రంగవల్లులు గంగిరెద్దులు హరిదాసులు పిండివంటలు చేసుకుని ఆనందంగా గడుపుతారని ప్రకృతికి సంబంధించిన ఈ పండుగ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైనదని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో రంగవల్లుల పోటీ పతంగుల పోటీలు నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి,ఆర్ మాలతి,వి ప్రశాంత్,ఎన్ నరేష్ కుమార్,కే కృష్ణారెడ్డి,ప్రీ ప్రైమరీ శిక్షకురాలు శిరీష,విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ గురుకులంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**ధర్మారం:జనవరి 09(నినాదం)**
మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఈ రోజు ఇంచార్జి ప్రిన్సిపల్ అరుణ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంత్రి వేడుకలు జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు. పాఠశాలలోని అంబేద్కర్ విగ్రహం ముందు నుండి మెయిన్ గేట్ వరకు విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు ఆకర్షణీయంగా ఉన్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి శోభను తీసుకువచ్చారు. ఉపాధ్యాయ బృందం పట్టుచీరలు అలంకరించుకొని పండగ వాతావరణాన్ని విద్యార్థులతో కలిసి పంచుకున్నారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపల్ అరుణ మాట్లాడుతూ.. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు పట్టుకొమ్మలని మనలో ఐక్యతకు నాంది అని విద్యార్థులకు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగనని చిన్నారులు మహిళలు ముఖ్యంగా రైతులకు ఈ పండుగ చాలా విశిష్టమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి పండుగలో భాగమైనటువంటి భోగి పండ్లు ముగ్గులో చేర్చి, భోగి మంటలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ప్రిన్సిపల్ అరుణ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకొని ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు అత్య ఫాతిమా,వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీలత, మంజుల, రజిత, విజయలక్ష్మి, సుజాత, శ్రీ వాణి,బి రజిత, ఎన్ పుష్ప,రత్న ప్రసన్న రాణి,కావ్య శ్రీ, సాగరిక, వేదిక, హేమ, అనూష, మమత,శోభారాణి, మాజీ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సుంచు మల్లేశం,వడ్కాపూర్ రవి, కాంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్ కేజీబీవీని తనిఖీ చేసిన అధికారులు



**ఖానాపురం, జనవరి9 (నినాదం):** ఖానాపురం మండలం అశోక్‌నగర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నర్సంపేట ఆర్‌డీఓ ఉమారాణితో పాటు పలువురు అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆర్‌డీఓ ఉమారాణి పలు సూచనలు చేశారు.పాఠశాల సౌకర్యాల పరిశీలించారు. కిచెన్ స్వచ్ఛత, ఆహార సిద్ధం పరిస్థితులు పరిశీలించారు. డార్మిటరీలో విద్యార్థుల ఉండే సౌకర్యాలు సమీక్షించారు. అలాగే వాష్ ఏరియా, శౌచాలయాల స్థితి తనిఖీ చేశారు.

**తల్లిదండ్రుల సమావేశం**
విద్యార్థుల అకడమిక్ ప్రగతి, శిక్షణ కార్యక్రమాలపై చర్చించారు. అందరూ ఉత్తమంగా చదువుతూ 10వ తరగతి గ్రేడ్స్ సాధించాలని, ఉన్నత విద్యలో ప్రవేశం పొందాలని విద్యార్థులకు సూచించారు. కేజీబీవీ పథకం లక్ష్యాల సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కిచెన్, పరిసరాలు, డార్మిటరీ, వాష్ ఏరియా రూమ్‌లను క్షణంగా పరిశీలించారు.తల్లిదండ్రులతో పేరెంట్ మీటింగ్ నిర్వహించి విద్యార్థులు 10/10 గ్రేడ్స్, జీపీఏ సాధించాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నర్సంపేట ఆర్‌డీఓ ఉమారాణి, ఖానాపురం తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ వనపర్తి అద్వైత, ఎంఈఓ చరణ్ సింగ్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మేనక , అశోక్ నగర్ సర్పంచ్ జాడి అచ్యుతం, ఉపసర్పంచ్ కుదురు సారయ్య తదితరులు ఉన్నారు.

# నర్సంపేటను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

### ఎమ్మెల్యే మాధవరెడ్డి



**నర్సంపేట జనవరి 9 (నినాదం) :** నర్సంపేట ను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడంతో పాటు పట్టణంలోని అభివృద్ధి పనులను చేస్తున్నామని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలలో ఇద్దరు చైర్మన్లు ఉన్నప్పటికీ అధికారం ఎమ్మెల్యే ఉన్నప్పటికీ తట్టెడు మట్టి కూడా పోయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని దాదాపు 80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. నర్సంపేట పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి మాదన్నపేట వరకు 60 ఫీట్ల సిసి రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణానికి 9 కోట్ల రూపాయలను మంజూరు చేసి పనులు ప్రారంభించామని తెలిపారు. అంతర్గత పట్టణంలో 40 కోట్లతో డ్రైనేజీ పనులు సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని మహేశ్వరం నుండి పర్శ నాయక్ తండ వరకు సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ నిర్మాణం సెంటర్ లైటింగ్స్ లకు 10 కోట్ల రూపాయలు,ముగ్ధంపురం రాజ పల్లె వరకు సెంట్రల్ లైటింగ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణానికి 8 కోట్ల రూపాయలు, తో అభివృద్ధి పనులు చేస్తున్నామని జీవోలు టెండర్లు సైతం పూర్తయి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తప్పుడు జీవోలు తెచ్చి ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టారు తప్ప ఏ ఒక్క పని చేయలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి హడావుడిగా ప్రారంభించారే తప్ప అందులో ఎలాంటి మిషనరీ కానీ పనులకు సంబంధించిన బిల్లులు గాని చెల్లించలేదని మా ప్రభుత్వం వచ్చిన తర్వాతనే బిల్లులు చెల్లించి మరో 150 కోట్ల రూపాయలతో కాలేజీకి మరియు నర్సింగ్ కాలేజీకి ముఖ్యమంత్రి చే శిలాఫలకం వేయించామని, 9 కోట్ల రూపాయలతో ఆసుపత్రిలో మిషనరీని తెప్పించుటకు ముఖ్యమంత్రి ఆమోదం తెచ్చామని అన్నారు. నర్సంపేట పట్టణ ప్రజల దాహాన్ని తీర్చడానికి అశోక్ నగర్ వద్ద ఉన్న డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టును పునర్ధరించి నర్సంపేట పట్టణ ప్రజలకు360 రోజులు నిరంతరాయంగా త్రాగు నీరు ఇవ్వడానికి 9 కోట్ల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు.

రాబోయే వేసవిలో ప్రజలకు నిరంతరాయంగా మంచినీరు అందిస్తామని అన్నారు. అభివృద్ధి అంటే కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తాం చేసేదే చెప్తామని దొంతి మాధవరెడ్డి అన్నారు.నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి పట్టు ఉందని 30 స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని,ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తు,ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు, నిరంతరం రేషన్ కార్డులు పంపిణీ, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చైర్మన్‌లు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ రెడియల్ రోడ్ సర్వే, భూ సేకరణను నిలిపివేయాలి

- కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్ డిమాండ్



**మహేశ్వరం, జనవరి 9 (నినాదం):** కడ్తాల్ మండల కేంద్రంలో గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు సర్వేను అదేవిధంగా భూసేకరణ తక్షణమే నిలిపివేయాలి కడ్తాల్ మాజీ జెడ్పీటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్.భూములు కోల్పోతున్న రైతన్నలకు సరైన పరిహారం పునరావాసం కల్పించే వరకు అండగా నేనుంటాను.ఈ ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న రైతులు నిర్వాసితులు తీర్వ ఇబ్బందులు పడుతున్నారని వారికి సరైన పరిహారం అందడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని లేనియెడల రైతుల పట్ల నిలిచి భూములు కోల్పోతున్న రైతన్నల కోసం నిరాహార దీక్ష కైనా వెనకాడనని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్ అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల తమ ప్రాంతంలో సామాన్య ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతన్నలు రోడ్డున పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భూ సేకరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాన్య ప్రజలను హడలెత్తించిన రేవంత్ సర్కార్ శివారు ప్రాంతంలో భూసేకరణ పేరిట రైతులను వెంటాడుతున్నారని ఒకవైపు ఫార్మా భూములు రైతులు కొన్ని నెలలుగా ఇల్లు వాకిలి వదిలి ఆందోళనబాట పట్టారని తాజాగా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు బాధిత రైతులు సైతం రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చిందని కెసిఆర్ ప్రభుత్వ హయాంలోని వంద అడుగులతో విశాల రహదారులు ఉన్నప్పటికీ ప్రధానంగా ఆర్ఆర్ నుండి త్రిబుల్ ఆర్ వరకు ఏకంగా 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ నిర్మాణానికి ప్రభుత్వం ఉరకలు పరుగులు పెడుతుందన్నారు. రహదారి నిర్మాణానికి భూములు ఇస్తున్న రైతుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి వివరిస్తుందని రైతులు హైకోర్టును ఆశ్రమించి తమ భూముల్లో రోడ్డు స్టే తెచ్చుకున్న ప్రభుత్వం అవేవీ పట్టించుకోకుండా టెండర్ల ప్రక్రియను పూర్తి చేసిందని రేపు మాకు నిర్మాణ పనులు కూడా మొదలుకా ఉన్నాయని రైతులకు పూర్తి న్యాయం చేయకుండా పనులు మొదలు పెడితే రైతులకు అండగా ఉండి రైతుల కోసం నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడనని కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీను నాయక్ మాజీ సర్పంచ్ లక్ష్మనరసింహారెడ్డి మాజీ డైరెక్టర్ జోగు వీరయ్య కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఉపసర్పంచ్ ముత్యాలు నాయకులు రాఘవరెడ్డి జంగయ్య శంకరయ్య శంకర్ రెడ్డి వెంకట్ రెడ్డి మల్లయ్య బిక్షపతి శివ చంద్రయ్య శివ వెంకటయ్య యాదయ్య రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయండి



- సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**మహేశ్వరం డిసెంబర్ 9 (నినాదం):** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో ప్రచార జాతను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై పార్టీ ప్రచార జాతను జండా ఊపి ప్రారంభించి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ జూ× 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18 ఖమ్మంలో జరగబోయే బహిరంగ సభలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార జాత మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాల్లో అన్ని గ్రామాలలో బస్తీలలో తిరిగి ప్రజలని కార్మికుల్ని చైతన్యం చేస్తూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజాం సంస్థానాన్ని ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు బాంచను దొర నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది, అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు.

జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం నిర్వహించిందని అన్నారు. జనవరి 18న జరిగే ఖమ్మం బహిరంగ సభలో పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ జిల్లా నాయకులు పల్నాటి యాదయ్య, మహేశ్వర మండల కార్యదర్శి పి దేవేంద్ర గౌడ్ కందుకూరు మండల కార్యదర్శి కొమ్మ గళ్ళ రాజు, బ్రహ్మాచారి రామచంద్రయ్య రమేష్ యాదగిరి శ్రీను రాణి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**పాలేరు జనవరి 09( నినాదం)**
జిల్లా లో ప్రభుత్వం చేపట్టిన గొర్రెల,మేకల కు నట్టల నివారణ కార్యక్రమం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గొర్రెల,మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు, అనాసాగారం సోసైటీ అధ్యక్షుడు ఎడ్ల తిరపతిరావు సూచించారు.మండలం లోని అనాసాగారంలో మూగజీవాలకు నట్టల నివారణ కార్యక్రమం ను చేపట్టారు.ఈసందర్భంగా ఆయన,మాట్లాడారు. పెంపకందారులు వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు వెంటనే అందించాలని కోరారు. పెంపంకందారులకు ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీ ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమం లో పెంపకందారులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా పశువైద్యాధికారుల సూచనలు చేశారు.జిల్లాలో చేపట్టిన నట్టల నివారణ కార్యక్రమం లో పెంపకందారులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.సీజనల్ వ్యాధులు రాకుండా పశువైద్యాధికారుల సూచనలు పాటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ బొడ్డు రాంబాబు,సంఘం ఉపాధ్యాక్షుడు నోముల వెంకటనారాయణ, కార్యదర్శి చిర్రా రాజు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**నల్లబెల్లి, జనవరి 9 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండైలోనిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు తాడబోయిన విజయ్--కీర్తన దంపతుల పుత్రిక శరణ్య నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ ఒడి నింపుట కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారి ఆయురారోగ్యాలతో, విద్యావంతురాలిగా, కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా ఎదగాలని ఆకాంక్షించారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణలో భాగంగా ఇలాంటి శుభకార్యాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మురాల మోహన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొనకటి రామారావు, నల్లబెల్లి సర్పంచ్ నాగెల్లి ప్రకాష్, లెంకాలపల్లి సర్పంచ్ కస్తూరి రవీందర్, నల్లబెల్లి వార్డు మెంబర్ సామల రాజు, మాజీ పాక్స్ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, గ్రామ పార్టీ నాయకులు ఊరటి నరేష్, చందర్లతో పాటు పలువురు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మయ్యకు పరామర్శ



**పాలేరు జనవరి 09( నినాదం)**
ఇటీవల మాతృవియోగంకు గురైన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య ను శుక్రవారం పలువురు పరామర్శించారు.మండలం లోని ముజ్జుగూడెం తన నివాసం కు వెళ్లి మృతురాలు అచ్చమ్మ చిత్ర పటం కు పూలమాలల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యుల ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు.నివాళులు అర్పించిన వారిలో వివిధ పార్టీల నాయకులు రావెళ్ల కృష్ణారావు,చిత్తూరు శ్రీను. మాదాసు శ్రీనివాసరావు, పాగర్తి సుధాకర్,కడియాల నరేష్ తదితరులు ఉన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 9 జనవరి 2026


## అంగన్వాడీ సెంటర్లో అక్షరాభ్యాసం



**మహాదేవపూర్ జనవరి 9, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని 8వ అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ హసీనా భాను ఉపసర్పంచ్ తుంగల శ్రీజలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు సర్పంచు ఉపసర్పంచులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సుజాత, నాగ లత, సత్యవాణి, సుశీల, గర్భిణీ స్త్రీలు, ఆశ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## క్రీడా ప్రతిభకు

## సీఎం కప్ పోటీలు మంచి అవకాశం




**మహాముత్తారం, జనవరి 09(నినాదం):** యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు మంచి అవకాశం అని మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి అన్నారు శుక్రవారం మహా ముత్తారం మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన టార్చ్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రఘు, స్థానిక సర్పంచ్ కొండ గొర్ల బాపు ఆధ్వర్యంలో సీఎం కప్ రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం పాఠశాల నుండి మహాముత్తారం ప్రధాన కూడలి స్తూపం వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కస్తూర్బా, మహాముత్తారం హై స్కూల్ విద్యార్థులు ప్రధానంగా పాల్గొన్నారు. యువత పెద్ద ఎత్తున ఆన్లైన్లో తమ పేర్లు నమోదు చేసుకొని గ్రామీణ స్థాయిలో సీఎం కప్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుండి ఒలంపిక్స్ వరకు వెళ్లే అవకాశం ఈ సీఎం కప్ ద్వారా జరుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేందర్ , ఉపాధ్యాయులు జాటోత్ రాంసింగ్, హాట్కార్ దేవ్ సింగ్ భూక్య మంజుల అజ్మీరా రవీందర్, పీడీలు విజయలక్ష్మి వెంకటేశ్వర్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, పీటి లు క్రీడాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యువతీ యువకులు పాల్గొన్నారు.


## మానవత్వం చాటుకున్న సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్

### -మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (నినాదం):** గోపాల్ పేట మండల కేంద్రానికి గ్రామానికి చెందిన జోగు సత్యం అనారోగ్యంతోబాధపడుతుండగా వారి కుమారులు హాస్పిటల్ లో అడ్మిట్ చేశారు. కానీ ఆరోగ్యపరిస్థితి విషమించి గురువారం మృతి చెందాడు. ఆసుపత్రిలో పేషంట్ బిల్లురూ.90 వేలు అని తెలుసుకున్న గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భర్తకర్రోళ్ళ భాస్కర్ తక్షణమే స్పందించి హాస్పిటల్ నిర్వాహకులతో మాట్లాడిరూ.20 తగ్గించే ఏర్పాటు చేశారు.అదేవిధంగా మానవతా దృక్పథంతో అంత్యక్రియలఖర్చులకోసం సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న శుక్రవారం స్వయంగా వారి ఇంటికివెళ్లి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈకార్యక్రమంలో గంధం నాగరాజు, బాలచంద్రయ్య, ఓంకార్, దేవన్న, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను సన్మానించిన చేనేత కార్మిక సంఘ నాయకులు



**మునుగోడు, జనవరి 9 (నినాదం):** చేనేత కార్మికుల సంఘాల గురించి శాసనమండలిలో ప్రస్తావించిన సందర్భంగా, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని శుక్రవారం మునుగోడు లో, మండలంలోని మునుగోడు, పలివెల, కొరటికల్లు గ్రామాలు చేనేత కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కలిసి, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ, చేనేత కార్మిక సంఘాలాకు సంబంధించిన సమస్యలు ఏవైతే ఉన్నాయో దానికి పరిష్కారం చేసే దిశగా ముందుకు వెళ్తానని తెలిపారు. చేనేత కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యలను శాసలమండలిలో ప్రస్తావించినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ సత్యమన్న ద్వారా మాకు మా సమస్యలకు, మా చేనేత సంఘాలకు మేలు జరుగుతుందని, మాకు నమ్మకం ఉన్నదని తెలిపారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులకు సహకారం అందిస్తాం

### -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (నినాదం):** వనపర్తి జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులు జాతీయ స్థాయిలోరాణించేందుకు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.జనవరి 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న సియం కప్ రెండవ ఎడిషన్ క్రీడలకు శుక్రవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం లోఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతారెడ్డి లు క్రీడా జ్యోతిని వెలిగించి కొత్త బస్టాండ్ మీదుగా జరిగేర్యాలీని ప్రారంభించారు. క్రీడాకారు లతో కలిసి క్రీడా జ్యోతి పట్టుకొని ఉల్లాసంగా, క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ వారు పరుగెత్తారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ క్రీడాకా రులకు స్ఫూర్తినిచ్చేందుకు పులి, జింక గురించి ఆయనవివరించారు.జింక కంటే పులి తక్కువ వేగంతో పరిగెడుతుందని కానీ జింకనుఎలాగైనా పట్టుకోవాలనే పట్టుదలతో ఉంటుందని, అదే జింక ఎక్కడ నేనుదొరికిపోతానో అనే భయంతో పరిగెడుతూ పులికిదొరికి పోతుందన్నారు. క్రీడాకారులు సైతం గెలవాలి అనే ఏకైక సంకల్పంతో పోటీపడాలని ఉద్బోధిం చారు. విద్యార్థులు ఇతరత్రా వ్యాపకాల మీద కాకుండా చదువు,క్రీడలపై మాత్ర మే దృష్టి పెట్టాలని సూచించారు. వనపర్తి జిల్లాకుక్రీడాపర్తి అని పేరుందని, వనపర్తి జిల్లా నుండి ఎంతో మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకొని ఇదే మైదానంలో ఫుట్ బాల్ఆడారని, ఇదే మైదానంలో ఆడుతున్న క్రీడాకారులు స్ఫూర్తిని పొందాలని సూచించారు.వనపర్తి జిల్లాలో క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంజరుగుతుందన్నారు. సర్వే నెంబర్ 55లో 25 ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ స్కూల్‌కు కేటాయించడం జరిగిందని, హా కీ గ్రీన్ టర్ఫ్‌, స్విమ్మింగ్ పూల్,క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ 2032 లోభారత దేశానికి వచ్చే గోల్డ్ కప్ లలో ఒకటి వనపర్తి జిల్లా నుండి కొట్టిఉండా లని, వనపర్తి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయనఆకాంక్షిం చారు. గెలుపు ఓటముల మధ్య తేడా చాలా స్వల్పంగా ఉంటుం దని, ఆతేడాను అధిగమించిన వారు విజేతలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని, గ్రామస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడా కారులను వెలికి తీసేందుకు సియం కప్‌గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిర్వహించి బాగా రాణించినవారికి రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకా రులను వెలికి తీసి అకాడమీలో చేర్పించి నైపుణ్య శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో ఒక క్రీడా మైదానం ఏర్పాటు చేసిఅవసరమైన క్రీడా సామాగ్రి అందుబాటులో ఉంచే విధంగా ప్రణా ళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు క్రీడలకు రాష్ట్రంలో రూ.840 కోట్లుఖర్చు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడాకా రులుగా తీర్చిది ద్దేందుకు సియం కప్ ను గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలి పారు. ఈ సదవకాశాన్ని గ్రామీణ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సియం కప్ క్రీడల్లో భాగస్వాములు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచే గెలుపు ఎలాసాధ్యమో నేర్చుకోవచ్చన్నారు.గత సియం కప్ లో వనపర్తి క్రీడాకారులు రాణించిరన్నర్ గా నిలిచారని, ఈసారి విన్నర్ గా రావాలని సూచించారు. పట్టణంలోబాడ్మింటన్ కోర్టు, జిమ్ తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని, వీటినిసద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు.జిల్లాఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ నాలుగు గోడల మధ్య నేర్చుకునే పాఠాలుఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, కానీ క్రీడా మైదానంలో నేర్చుకొనే విషయాలుజీవితానికి కావాల్సిన నైపుణ్యం అందిస్తుందన్నారు. జీవితంలో వచ్చే అనేకచాలెంజ్ లను సులువుగా గెలిచే విధంగా క్రీడలు నేర్పిస్తాయని పేర్కొన్నారు.ఓటమి కూడా ఆటలో ఒక భాగమే అని, దాని నుండి గుణపాఠాలు నేర్చుకొని విజయంసాధించాలని సూచించారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ బండారు శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ కుమార్ రెడ్డి, డిఈఓ అబ్దుల్‌ఘని, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి అంజయ్య, డీఎస్పీ వెంకటేశ్వర రావు,తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ పాలమోనికుమార్, పిడిలు, పిఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు

## పట్టణ అభివృద్ధికి తోడ్పడండి

**-ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎంను గెలిపించండి.**

**-సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య**



**మహబూబాబాద్ జనవరి 9(నినాదం):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నసిపిఎం పార్టీని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలని, అందుకోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుజి నాగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఆర్తి గార్డెన్లో పట్టణకార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగిన విస్తృత సమావేశంలో ఆయనముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా నాగయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎజెండా మీదకు రావాలన్నా అవిపరిష్కారం జరగాలంటే సిపిఎం అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందనిఅన్నారు. ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా సమస్యలపైపోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని అన్నారు.ప్రధానంగా కోతులు, కుక్కల సమస్యలు, వీధి దీపాలు, సైడ్ డ్రైనేజీ ,రోడ్లురైల్వే ప్లాట్ఫారం తో పాటు మంచినీరు, మురికి కాలువలు తదితర పట్టణసమస్యలపై నిర్విరామమైన పోరాటాలు చేసిన పార్టీ సిపిఎం అని తెలిపారు.అలాంటి పోరాటాలు చేస్తున్న వారికి ఓటు ద్వారా అధికారం ఇస్తే మరిన్నిసమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పేదల సమస్యలను పట్టించుకోకుండా కేవలంకార్పొరేట్ల కోసమే పనిచేస్తుందని తెలిపారు. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీచట్టాన్ని నిర్వీర్యం చేయడం కోసం కుట్రలు పన్నుతుందని దానికి వ్యతిరేకంగాపెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యుత్‌సంస్కరణల పేరుతో విద్యుత్ బిల్లు పెంచి విద్యుత్తును మొత్తం కార్పొరేట్లపరం చేస్తుందని విమర్శించారు. కార్మికులను కట్టు బానిసలు చేయడం కోసంకార్మిక చట్టాల స్థానంలో కోడ్లను తీసుకుని వచ్చిందని దానికి వ్యతిరే కంగాఫిబ్రవరి 12న పెద్ద ఎత్తున ప్రజలు సమ్మెకు పిలుపు ఇచ్చారని అన్నారు. పేదమధ్యతరగతి వర్గం ధరల పెరుగుదలతో అనేక రకాల ఇబ్బందులకు గురవుతుందని,దాన్ని పట్టించుకునే స్థితిలో మోడీ ప్రభుత్వం లేదని విమర్శించారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 100 వాగ్దానాలుచేసిందని వాటి అమలు చేయ డంలో వెనుకబడిందని తక్షణం ఇచ్చిన హామీలనునెరవేర్చాలని కోరారు. రాష్ట్రంలో వెనుకబడ్డ మహబూబాబాద్ ను అభివృద్ధి చేయ డం కోసం ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని ప్రధానంగా రైల్వే ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేయాలని సాగునీరు తాగునీరు అందివ్వాలని రాబోయేమున్సిపాలిటీ ఎన్నికల్లో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎంపార్టీ అభ్యర్థులనే ప్రజలు గెలిపించాలని ఆయన కోరారు.ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, ఆకులరాజు, జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పార్టీ పట్టణ కమిటీ సభ్యులురావుల రాజు చిపిరి యాకయ్య కుమ్మరి కుంట్ల నాగన్న చాగంటి భాగ్యమ్మ బానోత్‌వెంకన్న హేమ నాయక్ తోట శ్రీనివాస్ ఎర్ర శ్రీను గౌని వెంకన్న ఎండి రజాక్‌యామగాని వెంకన్న పులి గుజ్జు వెంకన్న లాలయ్య శాఖ కార్యదర్శి లు పార్టీసభ్యులు పాల్గున్నారు.

## ఒక్క లబ్ధిదారుడిని ఇబ్బంది పెట్టిన చర్యలు తప్పవు



**మహబూబాబాద్ జనవరి 9(నినాదం):** పేదోడి చిరకాల కోరిక సొంతింటి కళ .దీనికైరేవంత్ సర్కార్ అర్హులకు ఇందిరమ్మ ఇల్లు పథకం ను పారదర్శకంగా అమలుచేస్తుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం లోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీఓ లతోసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నిబంధనల ప్రకారంవెనువెంటనే బిల్లులు చెల్లించాలని ఎమ్మెల్యే గృహ నిర్మాణ శాఖ అధికారులనుఆదేశించారు. బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలనిస్పష్టంగా సూచించారు. లబ్ధిదారుల ను అనవసరంగా ఇబ్బంది పెట్టే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వంఇచ్చిన హామీ మేరకు న్యాయం జరగాలని, ఫైల్లను పెండింగ్‌లో పెట్టకుండాత్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి అయ్యేలా పర్యవేక్షణ పెంచాలని,ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు పూర్తిస్థాయిలో చేరాలంటే అధికారులుబాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో హౌసింగ్ పీడీ,హౌసింగ్ డి,ఈ,హౌసింగ్ఏఈలు, నియోజక వర్గ ఎంపిడిఓ లు, ఎంపీ వోలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (నినాదం) :** విద్యాలయాల్లో విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఆదేశించారు.శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంట కస్తూర్బా గాంధీబాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లోనిల్వ ఉన్న ఆహార పదార్థాలు, మంచి నూనే, కూరగాయల నాణ్యతను కలెక్టర్‌పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థులకు ఆహార పదార్థాల నాణ్యత,గడువు పరిలనకు పెట్టీ రిజిస్టరులో విద్యార్థుల సంతకాలు తీసుకోవాలనిఆదేశించారు.వంటగదిని పరిశీలించిన కలెక్టర్ భోజన నాణ్యతను పరిశీలించారు.విద్యాలయాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టీ పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు.జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, పాఠశాలఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని భార్య మృతి.. భర్తకు తీవ్ర గాయాలు



**మునుగోడు, జనవరి 9 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల పరిధిలోని గుర్తుతెలియని వాహనం ఢీకొని భార్య మృతి భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే,:దుబ్బాక నాగరాజు తండ్రి రాములు, వయస్సు (45 ) మరియు అతని భార్య సంతోష, వయస్సు( 35) లచ్చమ్మ గూడెం గ్రామం, నారాయణపురం మండలం, అను వారు తేదీ 08.01.2025 నాడు స్పెండర్ ప్లస్ బైక్ పై (ఏపీ 24 ఏడి 1579) కొయ్యలగూడెం గ్రామంలోని, గవర్నమెంట్ స్కూల్ లో తన కూతురి వద్దకు వెళ్లి చౌటుప్పల్ వస్తుండగా. మార్గమధ్యలో, మధ్యాహ్నం 12:45 సమయంలో కొయ్యలగూడెం శివారులోని వినాయకుని గుడి వద్దకు వచ్చేసరికి వెనకాల వస్తున్న! గుర్తు తెలియని వాహనం తన బైకు కు టక్కరి ఇవ్వగా అతడు, తన భార్య కిందపడిపోగ భార్యకు తలకు వెనుక భాగంలో మరియు ముందు భాగంలో బలమైన రక్త గాయాలు అయినవి, అతడికి ఎడమ మోచేతికి ఎడమ కాలుకి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించినారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన చికిత్స కొరకు హయత్ నగర్ సన్ రైస్ హాస్పిటల్ కి తరలించినారు, అక్కడ అతని భార్య చికిత్స పొందుతూ ,రాత్రి మృతి చెందడం జరిగింది. తేది: 09.01.2025 శుక్రవారం నాడు అతడి (నాగరాజు)ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ మాల్, తెలిపారు.

## ఆర్థిక సాయం అందించిన భాస్కర్ ఫౌండేషన్



**మునుగోడు, జనవరి 9 (నినాదం):** మునుగోడు నియోజక వర్గం గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామానికి చెందిన నర్ర సత్తయ్య ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈ ఎల్ వి భాస్కర్ మరియు బ్రదర్స ఫౌండేషన్ వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా ఒక క్వింటాలు బియ్యాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమంలో, అంతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు. ఐతరాజు హనుమంతు, గ్రామ సర్పంచ్ చందా వెంకటేశం, ఉపసర్పంచ్ జబ్బర్ లాల్, గ్రామ పెద్దలు కృష్ణయ్య, వీరమల్ల రాజు, నర్ర శ్రీనివాస్, నర్రా యాదయ్య, బాలరాజు, కృష్ణయ్య, పాల్గొన్నారు.

## సింగరాల మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండల కేంద్రంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ సింగరాల మల్లన్న జాతరకు జరుగుతున్న ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ బక్క కనకయ్యతో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఆదివారం రోజున సింగరాల మల్లన్న జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా స్వామివారి జాతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అంగరంగ వైభవంగా గ్రామస్తులందరూ స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లిస్తారన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. స్వామివారి ఆలయం వెనకాల ఈశాన్యం భాగంలో స్వామివారి ఊట బావి ఉందని ఆ భావినీరు తాగిన వారికి అష్ట ఐశ్వర్యాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారం మరియు వివిధ పార్టీల నాయకులందరూ కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. స్వామివారి ఆలయంలో రాతికడప ఉండడం వలన ఇప్పటివరకు గ్రామంలో వడగళ్ల వర్షం కురువలేదని తెలిపారు.ఈ కార్యక్రమం లో భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, ఎల్లారెడ్డి,నర్సింహారెడ్డి తిరుమల్, ఆంజనేయులు,స్వామి గౌడ్,వినయ్, మహేష్, నర్సింలు, కనకయ్య తదితరులు.పాల్గొన్నారు.

## బీవీ జీ రామ్ జీ బిల్ అందరికి ఆమోదయోగ్యం

**వికారాబాద్, జనవరి 9(నినాదం ):** బలమైన గ్రామాలు అభివృధి చెందిన భారత్ ప్రధాని మోదీ లక్ష్యం ఈ నేపథ్యంలోనే ఈ మార్పులవల్ల కూలీలకు, రైతులకు ఎక్కువ పని, మెరుగైన వేతనం, గౌరవప్రదమైన జీవనం లభిస్తుందని ఏ నామ్ దార్ నహీ కామ్ దార్ హై నినాదంతో ఈ బిల్లులో అనూహ్యమైన ప్రయోజకమైన మార్పులు చోటుచేసుకున్నాయని బీజేపీ నవాబుపేట మండల ప్రధాన కార్యదర్శి ఫత్తేపురం ప్రభాకర్ రెడ్డి అన్నారు. పని దినాల పెంపు 125 రోజులు చేయడం కనీస వేతనం రోజుకి 240 గా పెంపు శుభపరిణామమని ఆయన అన్నారు. రైతులకు లబ్దిదాయకంగా కూలీల కొరతలేకుండా విధివిధానాలు రూపొందించడం. స్కిల్ డెవలప్మెంట్ బయోమెట్రిక్ హాజరు, జియో ట్యాపింగ్ ద్వారా పని జరిగే ప్రదేశం తెలిపే విధానం, జవాబుదారీతనం పెరుగుతుందని చెప్పారు.( పధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించిన వికసిత్ భారత 2047 లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని సంక్షేమం పై ఆధారపడే స్థితినుండి స్వావలంబన వైపు నడిపించే విధంగా ఇది రూపుదిద్దుకుంటోందని అన్నారు.

# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

సంపాదకీయం

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకులు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడిరచడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ద ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడిరచాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడిరచలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# చర్చంతా రిజర్వేషన్ల పైనే!

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ క్షేత్రం రణరంగంగా మారింది. ఆదిలాబాద్‌లోని సంజయ్ నగర్ గల్లీల నుంచి చారిత్రక కోట ప్రాంతం వరకు ఇప్పుడు ఎక్కడ చూసినా 'రిజర్వేషన్ల' చిక్కుముడిపైనే ఉత్కంఠ సాగుతోంది. ఈ నెల 12న విడుదల కానున్న తుది ఓటర్ల జాబితా అభ్యర్థుల జాతకాలను తేల్చనుంది. ముఖ్యంగా గత ఎన్నికల రిజర్వేషన్లను పక్కన పెట్టి, ఈసారి 'రొటేషన్' విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుండటంతో సిట్టింగ్ కౌన్సిలర్ల వెన్నులో వణుకు మొదలైంది. ఏ వార్డు ఎవరికి కేటాయిసారో తెలియక, ప్రచారానికి వెళ్లాలో లేదో అర్థం కాక ఆశావహులు తలలు పట్టుకుంటున్నారు. ఇది కేవలం ఎన్నికల ప్రక్రియ మాత్రమే కాదు, క్షేత్రస్థాయి నాయకుల రాజకీయ మనుగడను నిర్ణయించే చావోరేవో తేల్చుకోవాల్సిన కీలక ఘట్టం.**

ఆశావహుల్లో మొదలైన వణుకు : పారదర్శకతకు పెద్దపీట మున్సిపల్ రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ రాజ్యాంగబద్ధమైన 73, 74వ సవరణలకు అనుగుణంగా అత్యంత పకడ్బందీగా జరగనుంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మరియు బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వార్డుల వారీగా జనాభా దామాషా పద్ధతిని అనుసరిస్తూనే, 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించడం ద్వారా సామాజిక సమతుల్యతను కాపాడనున్నారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రొటేషన్ పద్ధతిని పాటిస్తే, గతంలో జనరల్ కేటగిరీలో ఉన్న స్థానాలు ఈసారి బీసీ లేదా మహిళా కోటాలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ సాంకేతిక మార్పులే రాజకీయ పార్టీల వ్యూహాలను తలకిందులు చేస్తున్నాయి, పాత రిజర్వేషన్లనే నమ్ముకున్న నేతలకు ఇప్పుడు దిక్కుతోచని స్థితి ఏర్పడింది.

ఎమ్మెల్యేలకు సీఎం అల్టిమేటం : అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని 'గాంధీభవన్' వేదికగా వ్యూహరచన చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు; మున్సిపల్ గెలుపు బాధ్యతను నేరుగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు అప్పగించి వారి పనితీరుకు 'ర్యాంకులు' కేటాయించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని మున్సిపల్ వార్డుల్లో నిలబెట్టుకోలేకపోతే భవిష్యత్తులో టికెట్లు, పదవులపై ఆశలు వదులుకోవాల్సిందేనని సీఎం తేల్చిచెప్పారు. 'గల్లీ ప్రచారం కాదు.. ఇంటింటి ప్రచారం' అనే నినాదంతో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ 'ర్యాంకింగ్ సిస్టమ్' ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్‌ను నింపింది, గెలుపు కోసం వారు సర్వశక్తులు ఒడ్డాల్సిన పరిస్థితి నెలకొంది.

కేంద్రంపై కాంగ్రెస్ యుద్ధం: ఉపాధి హామీ చట్టం మార్పుపై పోరు మున్సిపల్ ఎన్నికల వేళ కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టం (ఉపాధి హామీ మార్పులు) కాంగ్రెస్ పార్టీకి కొత్త ఆయుధంగా మారింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉనికిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని, ఇది కూలీల పొట్ట కొట్టే చర్య అని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై ఫిబ్రవరి 2 నుంచి తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర విపక్షాలను ఎండగట్టాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక సమస్యలతో పాటు జాతీయ స్థాయి అంశాలను ప్రచారంలోకి తీసుకురావడం ద్వారా ఓటర్లను ఆకర్షించాలని భావిస్తోంది. బీఆర్ఎస్, బీజేపీలు చేసే అసత్య ఆరోపణలను సాక్ష్యాధారాలతో సహా తిప్పికొట్టేందుకు సోనియా, రాహుల్ గాంధీలను సైతం బహిరంగ సభలకు ఆహ్వానించడం రాజకీయ వేడిని పెంచుతోంది.

విపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలు : రసవత్తరంగా మారిన రాజకీయం మున్సిపల్ పోరులో ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు సైతం ఏమాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతు రుణమాఫీ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నాయి. ఏపీ అక్రమ నీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ సర్కారు మౌనాన్ని బీఆర్ఎస్ అగ్రనేతలు ఆయుధంగా మలుచుకుంటున్నారు. గత అసెంబ్లీ ఫలితాలను తిరగరాయాలని బీజేపీ కమలనాథులు తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ తర్వాత రాజకీయ వాతావరణం పీక్ స్టేజ్‌కి చేరుకోనుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలను అడ్డుకుంటూనే, ఓటర్ల నాడిని పట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. గెలుపు ఎవరిని వరిస్తుందో తెలియని ఉత్కంఠ ప్రతి వార్డులోనూ కనిపిస్తోంది.




పట్టణ అభివృద్ధికి దిక్సూచి మున్సిపల్ ఎన్నికలు కేవలం పదవుల పంపకం కాదు, ఇది పట్టణాల భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రక్రియ. రిజర్వేషన్ల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, చట్టబద్ధంగా అర్హులైన వారికి అవకాశం కల్పించినప్పుడే ప్రజాస్వామ్యానికి సార్థకత లభిస్తుంది. ఎమ్మెల్యేల ర్యాంకులు, పార్టీ పదవుల కంటే స్థానిక సమస్యల పరిష్కారమే పరమావధిగా అభ్యర్థులు పనిచేయాలి. అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి పేదలకు అందుతున్నాయా లేదా అనేదే ఎన్నికల అసలు ఎజెండా కావాలి. ఓటర్లు సైతం ప్రలోభాలకు లోనుకాకుండా, వార్డు అభివృద్ధిని కాంక్షించే నాయకులకే పట్టం కట్టాలి. తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులకు సంకేతంగా నిలిచే ఈ పురపోరులో అంతిమంగా ప్రజాస్వామ్యమే గెలవాలి. ఎందుకంటే, ప్రజల తీర్పే శిరోధార్యం.

**ఫిరోజ్ ఖాన్,**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

# గాంధారి ఖిల్లా రహస్యం..

## నేటి నాయకపోడులకు ఉన్న చారిత్రక బంధం ఇదే

**(600 ఏళ్ల నాటి శాసనం ద్వారా ఆదిమ తెగ రాజవంశ మూలాలను తవ్విన చరిత్రకారుడు)**

తెలంగాణ చారిత్రక భూపటంలో మంచిర్యాల జిల్లాలోని గాంధారి ఖిల్లా ఒక అద్భుతమైన ఏకశిలా సౌధం మాత్రమే కాదు, అది ఒక ఆదిమ గిరిజన తెగ అస్తిత్వానికి సజీవ సాక్ష్యం. సుమారు ఎనిమిది వందల ఏళ్ల క్రితం ఒకే కొండ రాయిని మలిచి నిర్మించిన ఈ దుర్భేద్యమైన కోట అసలు నిర్మాతలు ఎవరు, దీని వెనుక ఉన్న చారిత్రక సత్యాలేమిటి అనే రహస్యాలను ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ సత్యనారాయణ ద్యావనపల్లి తన అన్వేషణ ద్వారా వెలుగులోకి తెచ్చారు. 1990లో పురావస్తు శాఖ గుర్తించిన ఒక శాసనాన్ని ఆయన లోతుగా అధ్యయనం చేసి పరిష్కరించడంతో, పద్మనాయక వంశానికి మరియు నేటి నాయకపోడు (నాయక) ఆదిమ గిరిజన తెగకు మధ్య ఉన్న విడదీయలేని అనుబంధం శాస్త్రీయంగా నిరూపితమైంది. పల్లాలు, గుట్టల మధ్య దాగి ఉన్న ఈ చారిత్రక సత్యం, మధ్యయుగ తెలంగాణ సామాజిక పరిణామాలకు ఒక కొత్త అర్థాన్ని ఇచ్చింది.

చరిత్ర గమనంలో క్రీస్తు శకం 1384 నుండి 1399 మధ్య కాలం అత్యంత కీలకమైనది. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతాన్ని పద్మనాయకులు పాలిస్తున్నారు. ఈ శాసనాన్ని వేయించిన శ్రీ పెద్దిరాజు అనంతరాజు, నాయక తెగకు చెందిన అత్యంత శక్తివంతమైన యోధుడు మరియు పాలకుడు. ఆయన కేవలం పాలకుడు మాత్రమే కాదు, గొప్ప దైవచింతన కలిగిన వ్యక్తి కూడా. కంచి వంటి దక్షిణ భారత క్షేత్రాల నుండి వచ్చిన వైష్ణవ సాధువుల ప్రభావంతో, ఆ కాలంలో పద్మనాయక రాజులు వైష్ణవ సంప్రదాయాన్ని స్వీకరించారు. దీనికి అనుగుణంగానే క్రీస్తు శకం 1403లో (స్వభాను సంవత్సరం) పెద్దిరాజు అనంతరాజు గాంధారి కొండపై రఘునాయకులైన శ్రీరామచంద్రుని ప్రీత్యర్థం హనుమంతుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలోనే విగ్రహం ఇరువైపులా 'తిరుమణి నామాలు' అని పిలవబడే వైష్ణవ చిహ్నాలను చెక్కించారు. ఈ చారిత్రక ఆధారమే నేటి నాయకపోడులను 'తిరుమణి దారులు'గా గుర్తించడానికి పునాది వేసింది.

చరిత్ర గమనంలో అనేక రాజ్యాలు అంతరించిపోయినా, గాంధారి ఖిల్లా వైభవం, దానిని పాలించిన నాయక రాజుల వారసత్వం నేటికీ ఆదిమ గిరిజన తెగ అయిన నాయకపోడుల రూపంలో సజీవంగా ఉంది. ఒకప్పుడు కోటలను రక్షించి, రాజ్యాలను ఏలిన ఈ వీర జాతి, కాలక్రమేణా సామాజిక మార్పుల వల్ల అడవులకు పరిమితమై ఆదిమ గిరిజనులుగా గుర్తించబడినప్పటికీ, వారి మూలాలు మాత్రం గొప్ప రాజవంశానికి చెందినవేనని గాంధారి శాసనం నిరూపిస్తోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆరు వందల ఏళ్ల క్రితం శాసనం వేయించిన పెద్దిరాజు అనంతరాజు వారసులు ఇప్పటికీ ఆ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వారి పేర్లలో 'పెద్ది' లేదా 'పెద్దులు' అనే గౌరవప్రదమైన పదం కొనసాగుతుండటం ఒక విశేషం. గాంధారి జాతరలో ప్రధాన పూజారిని 'పెద్దులు' అని పిలవడం, వారి పూర్వీకులైన పెద్దిరాజు పట్ల ఆ తెగకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

సాంస్కృతిక పరంగా చూస్తే, నాయకపోడులు నేటికీ ఆచరిస్తున్న 'రణం కుడుపు' అనే సంప్రదాయం వారి వీరత్వానికి చిహ్నం. పద్మనాయక రాజుల కాలంలో యుద్ధంలో మరణించిన వీరులను స్మరిస్తూ, వారి త్యాగానికి గుర్తుగా నిర్వహించే ఈ క్రతువు, కేవలం ఈ ఆదిమ తెగకు మాత్రమే పరిమితమైనది. ఇది వారిని ఇతర సామాజిక వర్గాల నుండి వేరు చేయడమే కాకుండా, వారిని నిజమైన పద్మనాయక వారసులుగా ధృవీకరిస్తోంది. పెద్దిరాజు భార్య పెద్దమ్మ కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని, కోటలోని ఆలయాలను పునరుద్ధరించిందని జానపద గాథలు చెబుతున్నాయి. దీనిని బట్టి 15వ శతాబ్దపు ఆరంభంలోనే ఈ ఆదిమ తెగ ఒక సుసంపన్నమైన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండేదని తెలుస్తోంది. కోటలో నాగశేషుడు, శివుడు, హనుమంతుడు, కాలభైరవుడు వంటి ఏకశిలా విగ్రహాలు ఆనాటి శిల్పకళా వైభవానికి నిదర్శనం.

నాయకపోడుల సామాజిక జీవనంలో పద్మనాయక వారసత్వం అనేది కేవలం అధికారం గురించి మాత్రమే కాదు, అది ఒక జాతి ఆత్మగౌరవంతో ముడిపడి ఉంది. శతాబ్దాల తరబడి అడవి బిడ్డలుగా, కొండ కోనలను రక్షించే కావలికారులుగా ఉన్న వీరు, తమ పూర్వీకుల రాజసంస్కృతిని మరువలేదు. తమ కులదైవాలను కొలిచే పద్ధతుల్లో, వీరగాథలను వినిపించే తీరులో ఆ ప్రాచీన పరాక్రమం నేటికీ కనిపిస్తుంది. గాంధారి ఖిల్లా పైన ఉన్న ప్రతి రాయి, ప్రతి చెక్కడం ఈ ఆదిమ తెగ మూలాలను చాటుతుంటాయి. ఈ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, కొండల అమరిక కూడా ఆ కాలపు నాయక రాజుల యుద్ధ తంత్రానికి అనుగుణంగానే మలచబడ్డాయి. ఇది వారి మేధోశక్తికి, నిర్మాణ నైపుణ్యానికి పరాకాష్ట. శత్రువుల రాకను గమనించే నగారా గుండు ఆనాటి రక్షణ వ్యూహాలకు అద్దం పడుతుంది.

లోతుగా విశ్లేషిస్తే, ఈ నాయక రాజుల పాలన కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాలేదు, అది అడవి వనరుల సముచిత వినియోగానికి, పర్యావరణ సమతుల్యతకు ఒక గొప్ప నమూనాగా నిలిచింది. పద్మనాయక రాజులు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాలను కేవలం పన్నుల కోసం కాకుండా, వ్యూహాత్మక సైనిక కేంద్రాలుగా మలుచుకున్నారు. నాయకపోడులు తమ సహజాతమైన మెరుపు దాడి యుద్ధ నైపుణ్యాలతో శత్రువులకు సింహస్వప్నంగా మారారు. గాంధారి ఖిల్లాపై చెక్కబడిన శిల్పాలు, అక్కడ నిర్మించబడిన నీటి గుండాలు ఆనాటి సాంకేతిక తెలివితేటలకే కాకుండా, ఒక సంపూర్ణ స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థకు అద్దం పడుతున్నాయి. ఎత్తైన గుట్ట పైన ఉన్నప్పటికీ, ఎండాకాలంలో కూడా నీరు ఇంకిపోని 'నవతుల బావులు' ఆనాటి జల సంరక్షణ పద్ధతులకు సాక్ష్యం.

రాచకొండ కేంద్రంగా సాగిన నాయకపోడుల పరిపాలన తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. శత్రుదుర్భేద్యమైన కొండలు, లోయల మధ్య విస్తరించిన రాచకొండ సామ్రాజ్యం ఆనాడు నాయక రాజుల వ్యూహాత్మక చతురతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కొండలనే తమ కోటలుగా మలుచుకున్న నాయకపోడులు, ప్రకృతి సిద్ధమైన రక్షణ కవచాల మధ్య సుస్థిరమైన పాలనను అందించారు. ఈ ప్రాంతంలో కొలువై ఉన్న మైసమ్మ తల్లిని వారు తమ కులదైవంగా, రాజ్య రక్షకురాలిగా ఆరాధించేవారు. యుద్ధానికి వెళ్లేముందు నాయక వీరులు మైసమ్మ తల్లికి రక్తాన్ని తర్పణంగా ఇచ్చి 'రణం కుడుపు' నిర్వహించేవారని, ఆ తల్లి మహిమ వల్లనే వారు ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా శత్రువులను జయించేవారని జానపద గాథలు చెబుతున్నాయి. నేటికీ రాచకొండ పరిసరాల్లో ఉన్న గుట్టలు, శిథిలమైన కట్టడాలు ఆనాటి పాలకుల పౌరుషాన్ని చాటి చెబుతుండగా, మైసమ్మ తల్లి భక్తుల పాలిట కల్పవల్లిగా, మహిమాన్విత దేవతగా పూజలందుకుంటోంది. ఈ కొండ కోనల్లో ప్రతి రాయి ఆనాటి నాయక రాజుల రాజసంస్కృతిని, ఆధ్యాత్మిక నిష్ఠను మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

**దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి**
**స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు**
**శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక**
**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి**

**తిరుమల, నినాదం:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.

స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామి వారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు. దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు.

వివిధ విభాగాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడిరచారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు. రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో వైకుంఠ ద్వార దర్శనాలపై అవగాహన కల్పించామని అన్నారు. తిరుమలలో విద్యుత్ దీపాలంకరణపై భక్తులు విశేష ప్రశంస వచ్చిందన్నారు. తిరుమలలో టీటీడీ విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుమలలో నీటి కొరత లేకుండా నిరంతరాయం భక్తులకు నీటి సరఫరా చేశామని అన్నారు. ఈ పది రోజుల్లో 33 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ జరిగిందన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాలతో పోల్చితే ఈసారి 9.29 లక్షల మంది భక్తులకు అదనంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశామని అన్నారు. తొలి మూడు రోజులు టోకెన్ కలిగిన భక్తులకే దర్శనం కల్పించడం జరిగిందన్నారు. దర్శన క్యూ లైన్లు, రోడ్లు, మరుగుదొడ్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చక్కటి సేవలు అందించిన పోలీస్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు, మీడియా ప్రతినిధులకు ఛైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. గత వైకుంఠ ఏకాదశి రోజు 7 లక్షలకు పైగా దర్శించుకుంటే ఈసారి 12 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. టీటీడీ భక్తుల కోసం చేస్తున్న సౌకర్యాలను చూసి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని చెప్పారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవడంతో అనుకున్న దానికన్నా అదనంగా దర్శన సమయం సమకూరడంతో మరింత మంది భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం చేయించేందుకు అవకాశం ఏర్పడిరదని తెలిపారు.

ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

**గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు**
**గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం**

**న్యూఢిల్లీ :** స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్టాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిరదన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడిరచారు.బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్గంaన్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈ aప2aప టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడిరచారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 9
జనవరి 2026

## ఉపాధ్యాయురాలు చంద్రకళ చేయూత..తిథి భోజనం



**మిర్యాలగూడ జనవరి 9 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందజేయాలనే ఉద్దేశంతో ఏర్పాటుచేసిన తిథి భోజనం కార్యక్రమాన్ని శుక్రవారం మిర్యాలగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం లో ఘనంగా నిర్వహించారు. ఈ తిథి భోజనాన్ని ఆ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు చంద్రకళ చేయూతతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగాప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులకుపౌష్టికాహారాన్ని అందజేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిథి భోజనానికి సహకరించిన ఉపాధ్యాయురాలికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, ఎడవల్లి దామోదర్ రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టే మాధవి, టి శ్రీనివాసరెడ్డి, ధీరావత్ జల్ రామ్, యన్. చంద్రకళ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ 9 (నినాదం):** క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో మాడ్గులపల్లి మండలం గుర్రప్పగూడెం గ్రామములో (ఈూ-111) జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ముఖ్య అతిదిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంబించారు.. ఈ సందర్భంగా కొద్ది బ్యాటింగ్ మరియు బౌలింగ్ చేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు.. అనంతరం క్రీడలు మనిషికి మానసిక ధృడత్వాన్ని పెంపోదిస్తుందని పేర్కొన్నారుకార్యక్రమములో పాలుట్ల బాబయ్య, మిర్యాల మధుసూదన్, మారుతీ వెంకటరెడ్డి, కర్ర ఇంద్రా రెడ్డి, మోహన్ దాస్, డి.నాగరాజు, సిలివేరు శంకర్ తదితరులు ఉన్నారు..

## పక్కా సమాచారంతో గంజాయి కేసు నమోదు



**ధర్మపురి ప్రతినిధిజనవరి 09 ( నినాదం):** ధర్మపురి మండలం లోగంజాయి విక్రయం జరుగుతుందన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి తనిఖీలు నిర్వహించారు. ధర్మపురి శివారు కమలాపూర్ రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహించగా అనుమానాస్పదంగా అటుగా వెళుతున్న యువకుడిని తనిఖీ చేయగా అతడి వద్ద 129 గ్రాముల గంజాయి దొరికిందనిధర్మపురి ఎస్ఐ . జి మహేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన సమాచారం ప్రకారం ధర్మారం మండలానికి చెందిన కూతాడి దుర్గాప్రసాద్ మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి దగ్గర గంజాయి తీసుకొని ధర్మపురి ప్రాంతంలో విక్రయించుటకు ప్రయత్నించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని చెప్పారు. కంద్రకొండ వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగా మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం పోలీసులకు వివరించాడు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## అమీనాబాద్ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి




**కోదాడ,జనవరి 9(నినాదం):** అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని గ్రామ ఒకటో వార్డు మెంబర్ గోపతి లక్ష్మణ్ అన్నారు. సర్పంచ్ లలితమ్మ ఆదేశాలతో గ్రామంలో ప్రతి వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. రెండవ వార్డులో పైపులైన్ పగిలి ప్రజలు ఇబ్బంది పడుతూ ఉండటంతో స్పందించి పైపులైన్ మరమ్మత్తులు చేయించారు. సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామన్నారు...

## దశదిన కర్మలో బాల్యమిత్రులు



**ధర్మారం జనవరి 9 (నినాదం) :** వారి తోటి బాల్యమిత్రుడు అయిన లింగంపల్లి రాజేశం మాతృమూర్తి లచ్చవ్వ దశదినకర్మలో ఈరోజు కీ సులటపల్లి గ్రామంలో నిర్వహించగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె చిత్రపటం ముందు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు .తోటి మిత్రుడు ( క్లాస్మెంట్ )రాజేశం కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పెద్దాపురం మదన్ మోహన్ (నినాదం) టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇరుగురాల ఆనందం, ఎర్రం మల్లారెడ్డి గొర్రె పద్మారావు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ముందస్తు ముగ్గుల పోటీలు



**మహాదేవపూర్ జనవరి 9, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బెగ్లూర్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు వేసిన ము గ్గుల పోటీలను పాఠశాల ప్రధాన ఉపా ధ్యాయుడు రామ్మూర్తి ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో ముందస్తు సంక్రాంతిసంబరాలు నిర్వహించారు. అనంత రం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉపసర్పంచ్ సదానంద చారి లను పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు.

# ఐదేళ్ల అవినీతి అధ్యాయం..!

**-73 ఏళ్ల మున్సిపల్ చరిత్రకు కళంకం**
**-కోట్ల రూపాయల పౌర ధనం లూటీ**
**-రచన దర్శకత్వం ఎమ్మెల్యే సంజయ్**





**జగిత్యాల ప్రతినిధి జనవరి 9 నినాదం:** గడిచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే అనుమతి లేనిదే మున్సిపల్ చైర్ పర్సన్ నుంచి కౌన్సిలర్ వరకు తమ వార్డుల్లో జరిగే ఏ అభివృద్ధి కార్యక్రమాలకు కొబ్బరికాయ కొట్టకూడదనేది నిబంధన ఉన్నప్పుడు మున్సిపల్ లో జరిగే ప్రతి అవినీతి సంఘటన ఎమ్మెల్యేకు తెలిసి జరిగిందనేది స్పష్ట అవుతుంది. శాస్త్రీయంగా ఎన్నికైన.మహిళ మున్సిపల్ చైర్ పర్సన్ ను వేధింపులకు గురిచేసి పదవి నుంచే కాక పార్టీ నుంచి తరిమేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అవినీతిపరుడైన ఓ కౌన్సిలర్ కు ఇన్చార్జి చైర్పర్సన్ బాధ్యతలు అప్పగించి కోట్లాది రూపాయల అవినీతి అధ్యయాన్ని రచించారు. ఈ అవినీతిలో పాలుపంచుకోవడం ఇష్టం లేని కమిషనర్లను వెంట వెంటనే సాగనంపారు. ఇలా 16 మంది కమిషనర్లను బదిలీ చేసి మున్సిపల్ కు బ్లాక్ పేజీని పొందుపరిచారు. ఆశ పోతైన ఓ మున్సిపల్ కమిషనర్ అవినీతి ఫైళ్లపై సంతకం పెట్టి జైలు పాలయ్యారు. 1952 లో ఏర్పడిన జగిత్యాల మున్సిపాలిటీ చరిత్రకు గడిచిన ఐదేళ్ల పరిపాలన ఓ చీకటి అధ్యాయాన్ని జోడించారు.! లక్ష ఇరవై వేల పట్టణ జనాభాను పౌర సేవల పేరుతో అడుగడుగున మోసం చేసిన ఎమ్మెల్యే సంజయ్ పరివారం మళ్లీ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతుంది. కలెక్టర్లను మేనేజ్ చేస్తూ స్థానిక సంస్థల కలెక్టర్లను కట్టడి చేస్తూ కమిషనర్లతో కలిసి కోట్ల రూపాయల పట్టణ ప్రజల సొమ్మును మింగేశారు. వాహనాల మరమ్మత్తులు, డీజిల్ దోపిడీ, పారిశుద్ధ కార్మికుల రిక్రూట్మెంట్ ఒక్కటేమిటి అందిన కాడికి దోచేశారు. అక్రమార్కులను కాపాడటంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సఫలీకృతులయ్యారు. 1) 2020 జనవరి 27న శాస్త్రీయంగా మున్సిపల్ చైర్ పర్సన్ గా భోగ శ్రావణి బాధ్యతలు చేపట్టారు. టిఆర్ఎస్ చైర్ పర్సన్ గా బాధ్యతల కంటే ఎమ్మెల్యే సంజయ్ తో టార్చర్ అనుభవించానని అందుకే తట్టుకోలేక పదవికి రాజీనామా చేశానని అని చెప్పారు. చైర్ ర్సన్ గాశ్రావణి కొనసాగుతున్న సమయంలో భర్త కుటుంబ సభ్యుల జోక్యం అధికంగా ఉండడంతో ఎమ్మెల్యే కు నచ్చక వివాదం ఏర్పడినట్లు తెలుస్తుంది. 22 మంది పారిశుధ్య సిబ్బంది నియామకంలో అవకతవకలకు పాల్పడినట్లు అప్పట్లో తీవ్రమైన విమర్శలు ఎదుర్కొన్నారు. అలాగే డిజిల్ అవకతవకలు.. సానిటేషన్ వెహికల్ రిపేర్ లో మరి కొత్త వాహనాల కొనుగోలు ద్వారా కమిషన్ల వ్యవహారంలో ఎమ్మెల్యేకు శ్రావణి కి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలుస్తుంది. పట్టణ ప్రజల ద్వారా లక్ష రూపాయలు తారుమారు చేసినట్లు చెప్తున్నారు. 2). 2023 ఫిబ్రవరి 1 నుంచి 27 ఫిబ్రవరి 2024 వరకు మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న గోలి శ్రీనివాస్ కు చైర్ పర్సన్ బాధ్యతలు అప్పగించారు. ఇక్కడి నుండి మొదలైంది... అసలైన అవినీతి చీకటి అధ్యాయం కోట్ల లూటీ అయింది. 13 నెలల పాటు కొనసాగిన ఇన్చార్జి మున్సిపల్ చైర్ పర్సన్ పదవీకాలంలో దశాబ్ద ఉత్సవాల పేరుతో కోట్లు పంచుకున్నట్లు తెలుస్తుంది. ఈ దశాబ్ద ఉత్సవాల ఖర్చుకు సంబంధించి వివరాలు సమాచార హక్కు చట్టాన్ని కూడా దొరకడం లేదు. ఇన్చార్జి కమిషనర్ గా బోనగిరి నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వ్యవహారం పై పట్టణ పౌర సమాజంఈసడించుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. ఇన్చార్జి చైర్పర్సన్ ఇంకో అడుగు ముందుకేసి ఎమ్మెల్యే కనుసనల్లో పారిశుద్ధ్య కార్మికుల రిక్రూట్మెంట్ పెద్ద ఎత్తున చేశారు. ఈ రిక్రూట్మెంట్ కు కౌన్సిల్ అప్రూవల్ కానీ కలెక్టర్ అనుమతి గాని లేకపోవడం గమనార్హం. ఇక పట్టణంలో నిర్మాణాల విషయం చెప్పాల్సిన అవసరం లేదు.

## గందరగోళంలో ధర్మపురి ఓటర్ల జాబితా



**ధర్మపురి ప్రతినిధిజనవరి 09 ( నినాదం):** ధర్మపురి మున్సిపాలిటీ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా రూపొందించారని జాబితాను వెంటనే సరిచేయాలని కోరుతూ ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజగౌడకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఓట్ల నమోదు ప్రక్రియ ఎన్నికల నియమావళికి అనుగుణంగా లేకపోవడం తో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఓట్ల జాబితాలో దొర్లిన తప్పులను నాయకులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఒకే ఇంట్లో ఉండే భార్యాభర్తల ఓట్లు వేర్వేరు వార్డు ల్లో నమోదయ్యాయి. నక్కలపేట, కమలాపూర్ ఇందిరమ్మ కాలనీల్లో సొంత ఇళ్లు నిర్మించుకుని 10 ఏళ్లుగా నివాసం ఉంటున్నప్పటికీ, వారి ఓట్లు ఇంకా పాత అద్దె ఇళ్ల వార్డుల్లోనే కొనసాగుతున్నాయి. 6వ వార్డు లక్ష్మీ నరసింహ కాలనీకి చెందిన సుమారు 180 ఓట్లు 14వ వార్డులో కలిశాయి. అలాగే 13వ వార్డులో సుమారు 120 ఓట్లు ఇతర వార్డులకు చెందినవిగా నమోదయ్యాయి. స్థానికంగా నివాసం ఉండని ఇతర ఊర్ల వ్యక్తుల పేర్లను కూడా వివిధ వార్డుల్లో ఇక్కడ నివాసం ఉంటు న్నట్లుగా అక్రమంగా నమోదు చేశారని ఫిర్యాదు చేశారు. 9వ వార్డుతో పాటు పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇదే తరహా సమస్యలు ఉన్నాయని, అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి పరిశీలన జరిపినప్పుడే అసలైన వాస్తవాలు వెలుగులోకి వస్తాయని నేతలు పేర్కొన్నారు. అనర్హుల ఓట్లను తొలగించి, అర్హులైన వారికి వారి సొంత వార్డుల్లో ఓటు హక్కు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ కన్వీనర్ అయ్యోరి రాజేష్ కుమార్, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్, సీనియర్ నాయకులు చిలువేరి శ్యాంసుం దర్, ఒడ్నాల మల్లేశం, చిర్నేని. నర్సయ్య, మాజీ కౌన్సిలర్లు యూనస్, బండారి అశోక్, తరాల కార్తీక్, గుర్రాల సుధాకర్, నాయకులు బాకీ శేఖర్, చుక్క.రవి, అనం తుల లక్ష్మణ్, నక్క.రాజేందర్, జెట్టి. రాజన్న, వేముల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ



**మహదేవపూర్ జనవరి 9, (నినాదం):** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నూతన క్యాలెండర్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పి సూర్యనారాయణ మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల పక్షాన ఎస్ఎఫ్ఐ ఎప్పుడు పోరాడుతూనే ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్, భూపాలపల్లి, సీఐలు వెంకటేశ్వర్లు, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ , ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్షుడు శివకుమార్, సభ్యులు ఆయేషా, సన, అఖిల తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్టా ఉపన్యాస పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక




**మహాదేవపూర్ జనవరి 9, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆంగ్ల ఉపన్యాస పోటీలలో మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలు 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని సల్పాల సంకీర్తన జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు కవితను ఆయన అభినందించారు. ఈనెల 19న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలలో పాల్గొంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, రాజయ్య, తిరుపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అనిత, కిరణ్, షాజహా, సమ్మయ్య, శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

### రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి పై

## కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదు

### - కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం



**డోర్నకల్/మరిపెడ జనవరి 9(నినాదం) :** మహబూబాద్ జిల్లా మరిపెడ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథిగృహం ముందు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మనుదగ్ధం చేయడం జరిగింది. రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి పై అనుచితవ్యాఖ్యలు చేసిన కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన డోర్నకల్ నియోజకవర్గయువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్వైస్ ప్రెసిడెంట్ జర్పుల విజయ నాయక్ మాట్లాడుతూ ఎంపీ రాహుల్ గాంధీ ని మరియు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని వారికి క్షమాపణచెప్పాలి. లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకునేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నరేష్నాయక్, ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్, మరిపెడ మండల కోఆర్డినేటర్అక్కినపల్లి వెంకట సాయి, తిరుపతి వారితోపాటు కేసముద్రం వైస్ చైర్మన్ఐలమల్లు, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు నల్లుశ్రీకాంత్ రెడ్డి, అప్సర్, మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికాంత్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, గంధసిరి బీక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదు



**డోర్నకల్/మరిపెడ జనవరి 9(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథిగృహం ముందు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మనుదగ్ధం చేయడం జరిగింది. రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి పై అనుచితవ్యాఖ్యలు చేసిన కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన డోర్నకల్ నియోజకవర్గయువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్వైస్ ప్రెసిడెంట్ జర్పుల విజయ నాయక్ మాట్లాడుతూ ఎంపీ రాహుల్ గాంధీ గారినిమరియు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకొని వారికి క్షమాపణ చెప్పాలి. లేదంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకునేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముఖ్య నరేష్నాయక్, ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్, మరిపెడ మండల కోఆర్డినేటర్అక్కినపల్లి వెంకట సాయి, తిరుపతి వారితోపాటు కేసముద్రం వైస్ చైర్మన్ఐలమల్లు, మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు నల్లుశ్రీకాంత్ రెడ్డి, అప్సర్, మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికాంత్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, గంధసిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

### - మూడు కేసులు నమోదు - ఇద్దరి అరెస్ట్



**మహాముత్తారం, జనవరి 09(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లామహాముత్తారం మండలం పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాల్లో కాటారం, భూపాలపల్లి ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా నాటుసారా స్థావరాలపై దాడులుచేశారు. గుడుంబా నిర్మూలన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ఉన్నతాధికారులఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. దాడుల్లో 3కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, 15 లీటర్ల నాటుసారా, 20 కేజీలు చక్కర, 2 కేజీలు డ్రై ఈస్ట్ పౌడరును స్వాధీనం చేసుకోవడంజరిగిందని, అలాగే 900 లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో అధికారులు నాటుసారా వల్ల ప్రజలకు జరుగు నష్టంగురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఎవరైనా నాటుసారా తయారు చేసిన, రవాణా చేసిన, కలిగి ఉన్న అమ్మిన చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామనితెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఇన్స్పెక్టర్ బాదావత్ కిష్టయ్య, భూపాలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ షేక్ రబ్బానీ, కానిస్టేబుల్ వెంకటరాజు, కోటేశ్వర్,. విమల, మహేష్ షౌకత్ అలీతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబాన్ని

## పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (నినాదం)** పెద్దమందడి మండలం జంగమాయపల్లిగ్రామానికి చెందిన బీఅర్ఏస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులుఉండేకోటి నాగేంద్రం మాతృమూర్తి ఉండేకోటి లక్ష్మమ్మ శుక్రవారం అనారోగ్యంతోమృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీమంత్రి వెంట గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డుమెంబర్లు, బీ అర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 10 జనవరి 2026


# వనమా రాఘవతో నాకు ప్రాణ హాని ఉంది

**గిరిజనుడిని చూడకుండా ఇంటికి పిలిచి ఇష్టం వచ్చినట్లు తిట్టారు**

**పార్టీ కోసం నేను కష్టపడి పనిచేశా..**

**లంబాడీగా పుట్టడమే నేను చేసిన తప్పా..?**

**సెల్ఫీ వీడియోలో చందు నాయక్ ఆవేదన**

**గంటలోనే తప్పు చేశానంటూ మరో సెల్ఫీ..**

**బిఆర్ఎస్ వర్గాల్లో మళ్లీ అంతర్గత దుమారం**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి09(నినాదం) :** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమా రాఘనతో నాకు ప్రాణహాని ఉందంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణానికి భూక్యా చందు నాయక్ విడుదల చేసిన సెల్ఫీ వీడియో కలకలం సృష్టించింది. నిత్యం ఏదో ఒక వివాదంలో ఉంటున్న వనమా రాఘవ ఇప్పుడు మరో వివాదంలో పడ్డారు. చందూ నాయక్ సెల్ఫీ వీడియోలో.. వనమా రాఘవ తన నివాసానికి కార్పొరేషన్ ఎన్నికల కోసం మాట్లాడదామని తన మనుషులతో పిలిపించి పోటీ చేసే అభ్యర్థుల పేర్లు రాసుకుంటూ నీకు కార్పొరేషన్ టికెట్ రాదు.. రానివ్వను.. నీవు గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి జలగం వెంకటరావు దగ్గర పనిచేశావు.. జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు దగ్గర చేస్తున్నావు.. నీకు కార్పొరేషన్ టికెట్ ఎలా వస్తుందని అనుకుంటున్నావు.. నేను పార్టీలో ఉన్నా లేకపోయినా నా ఇంటికి కేసిఆర్, కేటిఆర్ బోజనానికి వస్తారు.. నేను ఏమి చెప్తే అదే శాసనం.. వారి దగ్గర ఏమి అనుకుంటున్నావు లంబాడీ లంజకొడకా నీ సంగతి చెప్తే నీ అంతు చూస్తా.. పార్టీలో నేను ఏమి చెప్తే అదే జరుగుతుంది..అంటూ వనమా రాఘవ నన్ను ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ నన్ను భయభ్రాంతులకు గురి చేశాడంటూ వీడియోలో మాట్లాడారు. అదే విధంగా లంబాడీ కులం అంటే అతనికి చాలా లోకువ.. నీతో నాకు ఏమి కాదురా నిన్ను వదలను అని బెదిరించాడంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వనమా రాఘవ చరిత్ర చూసుకుంటే అతని వల్ల ఎంతమంది చనిపోయారో అతని చరిత్ర చెప్తుందని, నాకు ఇప్పుడు అదే పరిస్థితి ఏర్పడుతుందని, రాఘవ తన స్వార్ధ రాజకీయాల కోసం నా లాంటి తక్కువ కులం వారిని, పార్టీ కోసం కష్టపడి పని చేసే వారిని చాలా అవమానపరిచి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ విషయం గురించి త్వరలో నేను కేటిఆర్, కేసిఆర్ దృష్టికి తీసుకొని వెళతానని, సంక్రాంతి అయిపోయిన తర్వాత నేను నా లంబాడీ సోదరులతో ప్రెస్ మీట్ పెడతానంటూ ఆ వీడియోలో పేర్కొన్నారు. అధిష్టానం రాఘవ పై చర్యలు తీసుకొని ఒక సామాన్యుడినైన లంబాడీ కులం వాడినైనా నాకు న్యాయం చేయాలని కోరుతున్నానంటూ వీడియో విడుదల చేశాడు. దీంతో ఒక్కసారిగా కొత్తగూడెం పొలిటికల్ హీట్ అందుకుంది. అసలే వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్న వనమా రాఘవపై మరోమారు ఆరోపణలు రావడం పట్ల కొత్తగూడెం ప్రజానీకంలో భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల హడావుడి నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీలో ఈ వివాదం చర్చనీయాంశంగా మారింది.

**గంటలోనే తప్పు చేశానంటూ మరో వీడియో..**

క్షణికావేశంలో వనమా రాఘవేంద్రరావు పై ఆరోపణలు చేశానని తన తప్పు తెలుసుకున్నానని కొత్తగూడెం ప్రజల గమనించాలని ఈ తప్పును క్షమించాలంటూ చందు నాయక్ మరో వీడియో గురజాల చేయడం మరింత చర్చనీయాంశంగా మారింది. వీడియో పెట్టిన గంటలోనే తప్పు చేశానంటూ మరొక వీడియో పెట్టడం పట్ల రాజకీయ ఒత్తిడి కారణమంటూ కొందరు భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న వనమా రాఘవ పై ఇలా సెల్ఫీ వీడియోలు రావడం కొత్తగూడెం నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. కార్పొరేషన్ ఎన్నికల వేళ బిఆర్ఎస్ లో ఈ సెల్ఫీ వీడియో తీవ్ర దుమారం లేపింది.

# దుండిగల్ తండా డంపింగ్ యార్డ్‌లో మరోసారి అగ్ని ప్రమాదం

**దట్టమైన పొగతో ఇబ్బంది పడుతున్న స్థానిక ప్రజలు**



**కుత్బుల్లాపూర్, జనవరి9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ తండా 2 డంపింగ్ యార్డ్‌లో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. చెత్తలో చెలరేగిన మంటల కారణంగా చుట్టుపక్కల ప్రాంతాలన్నీ దట్టమైన నల్లని పొగతో కమ్ముకు పోయాయి. ఈ పొగతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పాటు నల్లని పొగ కారణంగా శ్వాసకోశ సమస్యలు, కళ్ల మంటలు, తలనొప్పి వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో పొగ మరింతగా వ్యాపిస్తూ ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని వారు చెబుతున్నారు. దుండిగల్ మున్సిపాలిటీ నుంచి సర్కిల్‌గా మారినప్పటికీ తమ తండా పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ఎన్నాళ్లు ఈ కాలుష్యంలోనే జీవించాలి?" అని ప్రశ్నిస్తూ, డంపింగ్ యార్డ్‌ను తొలగించి ప్రత్యామ్నాయ స్థలానికి తరలించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ఇప్పటికీ శాశ్వత పరిష్కారం కనిపించడం లేదని మండిపడుతున్నారు. ప్రతిరోజూ ఇంతటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సంబంధిత అధికారులు, కమిషనర్ స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై వెంటనే అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్‌లో మంటలను పూర్తిగా అదుపులోకి తేవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో పెద్దఎత్తున ధర్నా, ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై సర్పంచ్ మర్రి సంధ్య విస్తృత పర్యటన

**ధాన్యం కొనుగోలు కేంద్రం, వైకుంఠధామం, డంపింగ్ షెడ్లలో పరిశీలన**



**అశ్వాపురం, జనవరి9 (నినాదం) :** మండల పరిధిలోని మొండికుంట గ్రామ ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్, అక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో చర్చించారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురిచేయకూడదని సూచించారు. అవసరమైతే గ్రామపంచాయతీ తరపున సహకార సంఘానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయనున్న నర్సరీ స్థలాన్ని పరిశీలించడంతో పాటు, డంపింగ్ షెడ్‌లలో తడి--పొడి చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించారు. వైకుంఠధామంలో నెలకొన్న పలు సమస్యలను పంచాయతీ కార్యదర్శితో కలిసి పరిశీలించారు. దహన కార్యక్రమం జరిగే ప్రాంతంలో ఉన్న దిమ్మల చుట్టూ గ్రావెల్ వేసి సౌకర్యాలు మెరుగుపరచాలని, వసతి గదిలోని విరిగిపోయిన ట్యాప్‌లను కొత్తవాటితో మార్చాలని, గతంలో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తేవాలని కార్యదర్శికి సూచించారు. అలాగే మొండికుంట ప్రధాన రహదారి వెంబడి ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతానికి తక్షణమే పైప్‌లైన్ వేయాలని, గ్రామపంచాయతీ మోటార్ల దగ్గర నుంచి కెవిఆర్ ఫంక్షన్ హాల్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా నివసిస్తున్న ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు గేట్ వాల్వ్ లేదా మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి మిషన్ భగీరథ నీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్‌ను కోరారు. తుమ్మలచెరువు ప్రధాన రహదారిపై కూడా పైప్‌లైన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్, నెల్లిపాక సహకార సంఘం సీఈఓ వెంకట్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది, సహకార సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# క్రీడా రంగంలో నిజామాబాద్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలి

**అర్బన్ ఎమ్మెల్యేతో కలిసి సీఎం కప్ టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 9 (నినాదం) :** క్రీడా రంగంలో నిజామాబాద్ జిల్లా ఖ్యాతిని మరింతగా ఇనుమడింపజేయాలని జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీ.ఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ క్రీడా పోటీలను పురస్కరించుకుని శుక్రవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణతో కలిసి జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. పాలిటెక్నిక్ మైదానం నుండి ప్రారంభమైన టార్చ్ రిలే ర్యాలీ, ప్రధాన మార్గాల మీదుగా పాత కలెక్టరేట్ గ్రౌండ్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా నుండి నిఖత్ జరీన్, యెండల సౌందర్య, గూగులోత్ సౌమ్య, హుస్సాముద్దీన్ వంటి అనేక మంది అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తుండడం ఎంతో గొప్ప విషయం అన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థిని, విద్యార్థులు, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడల్లో ధనిక, పేద అనే తారతమ్యం ఉండదని, ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ప్రతిభనే కొలమానం అని క్రీడాకారులకు మార్గనిర్దేశం చేశారు. అతి సామాన్య కుటుంబం నుండి వచ్చిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్ జీవితమే ఇందుకు చక్కటి నిదర్శనమని కలెక్టర్ ఉదహరించారు. క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిస్తే బంగారు భవిష్యత్తు సొంతం అవుతుందన్నారు. సీ.ఎం కప్ క్రీడా పోటీలలో అన్ని అంశాలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చి, నిజామాబాద్ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. తాను కూడా స్విమ్మింగ్ క్రీడాకారిణి అని, ఫ్రీ స్టైల్, రిలే, బటర్ ఫ్లై తదితర విభాగాలలో అనేక పోటీలలో పాల్గొన్నానని కలెక్టర్ క్రీడల పట్ల తనకు గల ఆసక్తి గురించి తెలియజేశారు. చక్కటి దేహదారుఢ్యానికి, ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో ఉపకరిస్తాయని గుర్తు చేశారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెదడు చురుకుగా మారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపగలుగుతారని, అన్ని రంగాలలో చక్కగా పని చేయవచ్చని సూచించారు. క్రీడల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, దురలవాట్ల బారిన పడకుండా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఇందుకు క్రీడలను వేదికగా మల్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన,క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయం

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మున్సిపల్ జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సత్తా చాటాలి**

**ఇల్లందు పట్టణంలో రూ 3.17 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**నూతన సర్పంచులుకు మంత్రి పొంగులేటి సన్మానం**



**ఇల్లందు, జనవరి9 నినాదం:** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా గెలిచిన సర్పంచులు సుపరిపాలన అందిస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సింగరేణి పాఠశాల క్రీడా ప్రాంగణంలో శుక్రవారం నూతనంగా గెలిచిన సర్పంచులకు వార్డు మెంబర్లకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వంలో గడిచిన రెండేళ్లలో ప్రజలకు అందించిన సుపరిపాలన సంక్షమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు 69% గెలుపు అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామా ల అభివృద్ధి లక్ష్యంగా అనేక కార్యక్రమాలతో పాటు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత విద్యుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతుబంధు కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నది అని తెలిపారు. మరో మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. మహిళలకు డ్వాక్రా రుణాల మాఫీ, వడ్డీ లేని రుణాలు, సారె రూపంలో చీరలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగు తాగునీరు అందిస్తామని ఈ మేరకు వచ్చే బడ్జెట్లో నిధుల కేటాయింపు చేస్తామన్నారు. 130 సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ హయాంలోని పేద ప్రజలకు సంక్షమ పథకాలు దరి చేరుతాయి స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అందుకు ప్రజల ఆశీస్సులు దండుగ ఉన్నాయని అన్నారు.

**ప్రజల ఆశీస్సులతో 100 కు పైగా సర్పంచ్ స్థానాలు: కోరం కనకయ్య ఎమ్మెల్యే**

ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 101 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుంది. ఇంద్రమ్మ రాజ్యంలో రేవంత్ రెడ్డి పరిపాలనలో అందిస్తున్న సంక్షమ పథకాలు ఇంటింటికి గ్రామాల్లో సర్పంచులు ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి. వచ్చే మున్సిపల్, జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక స్థానాలను గెలిచే విధంగా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలి.

**ఇల్లందు పట్టణాన్ని అద్దంలా తీర్చిదిద్దుతా: మంత్రి పొంగులేటి**

మున్సిపల్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పట్టణాన్ని అద్దంలో తీర్చిదిద్దుతానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 1,4,7,8,9,18,22,24 వార్డులలో రూ. 3.17 కోట్ల నగర అభివృద్ధి నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబ మూర్తి, బోళ్ళ సూర్యం, మండల రాము, ఐదు మండలాల నాయకులు , కార్యకర్తలు, డిఎస్పి చంద్రబాను, సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ తదిత రులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తిరుగుబాటు తప్పదు

**కుత్బుల్లాపూర్ టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశంలో**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ హెచ్చరిక.**

**అక్రిడిటేషన్ కార్డుల కోతపై ఆగ్రహం**

**త్వరలో పోరాట కార్యాచరణకు సిద్ధం కావాలి**

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక**



**కుత్బుల్లాపూర్, జనవరి 9 (నినాదం) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టీయూడబ్ల్యూజే - హెచ్ -143) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశం సూరారం వి ఐ పి ఫంక్షన్ హాల్ ల్లో నియోజకవర్గ అధ్యక్షులు సుధీర్ మంకాల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షమాన్ని విస్మరిస్తోందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**గతంలో సంక్షమం - ప్రస్తుతం నిర్లక్ష్యం.**

గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టులకు అండగా నిలిచామని మారుతి సాగర్ గుర్తు చేశారు. నాడు 23 వేల అక్రిడిటేషన్ కార్డులు అందించడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ హెల్త్ కార్డుల ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందించిన ఘనత తమదేనని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 42 కోట్ల సంక్షమ నిధిని ఏర్పాటు చేశారని, కానీ ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీలు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు.

**కొత్త జీవోలతో జర్నలిస్టుల మధ్య చిచ్చు.**

ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవోల వల్ల దాదాపు 13 వేల అక్రిడిటేషన్ కార్డులకు కోత పడిందని, ఇది జర్నలిస్టులకు తీరని నష్టమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కేబుల్ జర్నలిస్టులకు అన్యాయం చేయడం సరికాదు,డెస్క్ జర్నలిస్టులకు విడిగా జీవో జారీ చేసి, క్షత్రస్థాయి జర్నలిస్టులకు వారికి మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. 252 జీవోను వెంటనే సవరించాలి, లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తాం అని పేర్కొన్నారు. "జర్నలిస్టుల సంక్షమానికి కృషి చేస్తే పాలాభిషేకం చేస్తాం.. విస్మరిస్తే రోడ్లపై నిలదీస్తామని మారుతి మారుతి సాగర్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం, ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని స్పష్టం చేశారు. పదవులను పొడిగించుకోవడంపై ఉన్న శ్రద్ధ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.

**టీయూడబ్ల్యూజే - హెచ్ 143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక.**

ఈ సమావేశం అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడుగా సింగిరెడ్డి కృష్ణా రెడ్డి (సూర్య), అధ్యక్షుడుగా మాదగారి సుగ్రీవుడు (సీనియర్ జర్నలిస్టు ప్రజాజ్వాల ఎడిటర్) ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి (సీవీఆర్), కోశాధికారిగా ఎర్రోళ్ల బాబు (నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మహేందర్ రెడ్డి (సాక్షి), బాన్సువాడ వెంకటేష్,కోడ శ్రీనివాస్ (99టీవీ), కళ్యాణ్ (నవ తెలంగాణ), సహాయ కార్యదర్శి సాయి జుట్టు, ప్రమోద్, సూర్య చందర్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు యాకూబ్, పాండురంగ, బిక్షపతి,పలనాటి శివ కుమార్ కార్యనిర్వాహక కార్యదర్శి, పెంటయ్య, సందీప్ ,పి శివలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోలా వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, మాజీ అధ్యక్షులు అమరేందర్, రాష్ట్ర నాయకులు ఉద్దండపురం వెంకటేష్ గౌడ్, రవి చంద్ర, రాష్ట్ర నాయకులు శివాజీ, శ్రీనివాస్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# విలేకరి నర్సింగ్‌కు అండగా నిలిచిన ఎమ్మెల్యే వివేకానంద

**రూ. 50 వేల ఆర్థిక సహాయం**

**అందజేసిన కార్పొరేటర్ జగన్, బి ఆర్ ఎస్ నాయకులు.**

**చొరవ చూపిన టీయుడబ్ల్యూజె (ఐజెయు) కుత్బుల్లాపూర్ యూనిట్**



**కుబ్బుల జనవరి9 (నినాదం) :** అనారోగ్యంతో బాధపడుతున్న విలేఖరి నర్సింగ్ కు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కేపీ వివేకానంద గౌడ్ అండగా నిలిచారు. రూ. 50 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కే జగన్, బిఆర్ఎస్ డివిజన్ నాయకులు ఎమ్మెల్యే తరపున నర్సింగ్ కుటుంబాన్ని పరామర్శించి నగదును అందజేశారు. గతంలో నర్సింగ్ అనారోగ్య పరిస్థితిని తెలుసుకున్న వివేకానంద స్వయంగా వచ్చి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాను అండగా ఉంటానని హామీలు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కుతుబులాపూర్ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్థిక పరిస్థితిని మరో మారు వివరించారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే పార్టీ కార్యకర్తలతో ఆర్థిక సహాయాన్ని పంపించారు. కార్పొరేటర్ జగన్ ఆధ్వర్యంలో నగదును నర్సింగ్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నర్సింగ్ కు సూచించారు. తమ పార్టీ విలేకరులకు ఎప్పుడు అండదండలిగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి బాబా, ఉపాధ్యక్షులు శ్రీధర్, నాయకులు సంతోష్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు, పార్టీ నాయకులు బాబు గౌడ్, మల్లేష్, పాపిరెడ్డి, మహేందర్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడి మృతి



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి 09.(నినాదం):** నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని కోతల గాశీ గ్రామానికి చెందిన జాదవ్ పవన్ కుమార్ గుండెపోటుతో మరణించినట్లు స్థానికులు కుటుంబీకులు తెలిపిన వివరాలఆధారంగా కోతులుగాం గ్రామానికి చెందిన జాదవ్ పవన్ వయస్సు 35, మృతుడు గత 15 సంవత్సరాలు గా మైక్రో ఫైనాన్స్ సంస్థల లో పనిచేస్తూ. కోరుట్ల ఆర్ బి ఎల్ మైక్రో ఫైనాన్స్ సంస్థలో ఏరియా మేనేజర్ గా విధులు నిర్వహిస్తు గురువారం రాత్రి కోరుట్లలో మధ్య రాత్రి గుండె ఫోటూ రావడంతో మృతి చెందాడు మృతునీ సమాచారం అందిన వెంటనే స్వగ్రామానికి తీసుకువచ్చి కుటుంబీకులు స్నేహితులు బంధువులు గ్రామస్తులు పెద్ద మొత్తంలో పాల్గొని అంత్యక్రియలు నిర్వహించారు మృతుడికి భార్య వైష్ణవి ఇద్దరు బాలికలు దీక్షత శాన్విత కలరు

# అభివృద్ధి దిశగా నూతన సర్పంచ్ ఉప్పు లక్ష్మ

**మంచిరామి గ్రామ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి**





**సుల్తానాబాద్, జనవరి 09(నినాదం);** కొత్తగా ఎన్నికైన సుల్తానాబాద్ మండలం మంచి రామి సర్పం చ్ ఉప్పు లక్ష్మ విద్యావంతురాలు కావడంతో సర్పంచిగా ఎన్నికవ్వడంవెంటనే అభివృద్ధి పనులపై దృష్టి పెట్టారు. గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారంగా నూతన గేట్ వాల్ ఏర్పాటు చేసి,నీటి సరఫరాను ప్రారంభించా రు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ కి కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగ న్వాడి పాఠశాలలో నిర్వహించిన అన్నప్రాసన కా ర్యక్రమంలో పాల్గొని పిల్లలకు స్వయంగా భోజనం తినిపించారు. మధ్యాహ్నభోజన పథకంలో భా గంగా పిల్లలకు అందిస్తున్న ఆహార నాణ్యతను ప రిశీలించి, వడ్డించి వారికి అందుతున్న సౌకర్యాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు,పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**జిల్లా మున్నూరుకాపు అధ్యక్షులు ధర్మపురి సంజయ్**



నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 9 (నినాదం) : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్‌లుగా,వార్డు సభ్యులుగా గెలుపొందిన మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించుకుంటామని జిల్లా మున్నూరుకాపు సంఘ జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు. శుక్రవారం అయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంజయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు ప్రజాప్రతినిధులను ఈ నెల 11వ తేదీన శివాజీ నగర్ లోని శంకర్ భవన్ పాఠశాల నుండి భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీ ప్రగతి నగర్ లోని మున్నూరు కాపు సంఘానికి చేరుకొని అక్కడ వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని మున్నూరు కాపు కులస్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా మున్నూరు కాపుల ఐక్యతను చాటు కోవడం జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆకుల చిన్న రాజేశ్వర్, ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం । తెలంగాణ
10 జనవరి 2026

## ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలి

### ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీకి రిప్రజెంటేషన్ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మునుగోడు, జనవరి 9 (నినాదం):** మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్యని కలిశారు. మునుగోడు శాసనసభ్యులు, కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. నియోజక వర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్యను కలిశారు..మునుగోడు నియోజక వర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య కి రిప్రెజెంటేషన్ ఇచ్చారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.

## భద్రత నియమాలు పాటిస్తూ గమ్యానికి చేరండి

### జిల్లా ఎస్పీ నరసింహ



**కోదాడ,జనవరి 9 (నినాదం):** సంక్రాంతి పర్వదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే ప్రయాణికులు భద్రతా నియమాలు పాటిస్తూ వాహనాల వేగాన్ని నియంత్రించుకొని ప్రయాణిస్తూ గమ్యానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ సూచించారు శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ జంక్షన్ వద్ద జరుగుతున్న మరమ్మత్తులను డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వాహనాల రద్దీ పెరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత నేషనల్ హైవే అధికారులకు సూచించారు.. వాహనదారులకు అర్థమయ్యేలా డైరెక్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు... వాహన వేగాన్ని అదుపులో ఉంచుకొని నిబంధనలు పాటిస్తూ ప్రయాణించాలని పండుగ ప్రయాణం విషాదంతో ముగియకూడదని హితవు పలికారు .. ఆయన వెంట పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి ఉన్నారు

### జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్లో

## ఈ వేస్ట్ ఎలక్ట్రానిక్ సామాన్ల సేకరణ

**రాజేంద్రనగర్ జనవరి 9 ( నినాదం):** జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్లో ఈ వేస్ట్ ఎలక్ట్రానిక్ సామాన్య సేకరణ 12 నుంచి 13 వరకు నిర్వహిస్తామని జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేస్ట్ ఎలక్ట్రిక్ సామాన్లు, లాప్టాప్ లు, పాత ఫోన్లు, పాత టీవీలు, కేబుల్ వైర్లు, లాంటి ఈ వేస్టును సేకరించుటకు నార్సింగి సర్కిల్లో ఐదు వార్డ్ ఆఫీసులను ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. ఆయా ప్రాంతాల నుంచి సేకరించిన సామాన్లను ఈ డివిజన్లో వేయాలన్నారు. 124 నార్సింగి సర్కిల్ ఆఫీస్,125 కోకాపేట్ కమ్యూనిటీ హాల్ ,126 గండిపేట్ వార్డు ఆఫీస్,127 మణికొండ వార్డు ఆఫీస్, 128 నెక్నాపూర్ వార్డ్ ఆఫీస్ లను ఏర్పాటు చేయడం జరిగిందనీ ఆయన తెలియజేశారు. ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు. ఈ సేకరణను నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు.

## ప్రజా సమస్యలపై వెంటనే స్పందించండి

### అడిషనల్ కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**అల్వాల్, జనవరి 9 ( నినాదం):** మల్కాజిగిరి జోనల్ పరిధిలో అడిషనల్ కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా ఏఓసి నుంచి ఆర్కే పురం వరకు ఉన్న ప్రధానరహదారులు,ఆర్ యు బి. ఆర్ఓబిలను ఆయన పరిశీలించారు. అనంతరంమల్కాజిగిరిజోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో శ్రీ టి వినయ్ కృష్ణారెడ్డి. మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి, వాటిని సమర్థవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలోజోనల్ కమిషనర్ శ్రీ సంచిత్ గంగ్వార్,డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జకీయా సుల్తానా, ఉప కమీషనర్ గోపాల్ రావు,సిటీ ప్లానర్ శ్రీ శ్రీనివాస్,శ్రీమతి సంగీత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి9 (నినాదం):** అల్వాల్ సుభాష్ నగర్ 135 డివిజన్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేబుల్ శేఖర్, టీఎస్ సంజు కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు పాఠశాల విద్యార్థుల సమక్షం లో బాణా సంచా కాల్చి, కేక్ కట్ చేసి మైనం పల్లి హనుమంతరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకు కేక్,బిస్కెట్స్, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి,టీవీ భాస్కర్,కృష గౌడ్,బిఎన్. రమేష్,శివ,శామ్ సుందర్,శివ శంకర్,నరేష్,సంజీవ్ కుమార్,రాజేందర్, జోసఫ్, ,సత్యం , మధుసూదన్ గౌడ్,బాలరాజు ,సుధాకర్ ,సందీప్ రెడ్డి,నిరంజన్ పద్మ ,జ్యోతి, లక్ష్మ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసి ప్రభావిత సమస్యలపై మంత్రి పొంగిలేటికి సర్పంచ్ రమేష్‌బాబు వినతి

**ఇల్లందు, జనవరి8 (నినాదం) :** జెకె 5 ఓసి విస్తరణ లో భాగంగా ఓసి ప్రభావిత ప్రాంతాల్లో భాగమైన విజయలక్ష్మి నగర్ పంచాయతీ ప్రజలకు న్యాయం చేయాలని విజయలక్ష్మి నగర్ పంచాయతీ సర్పంచ్ చాందవత్ రమేష్ బాబు టిడిపి నియోజక వర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీయులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఇల్లందులో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ కలిసి విజయలక్ష్మి నగర్ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను మంత్రితో పాటు, ఏమ్మెల్యే కోరం కనకయ్యకు వివరిస్తూ సింగరేణి పుట్టిన ప్రాంతం ఇల్లందు గతంలో అనేక అండర్ గ్రాండ్ మైన్ ఉన్నా ఈ ప్రాంతాలో ఈ రోజు జెకె-5 కొనసాగింపు ఓపెన్ కాస్ట్ పై ఆధారపడి ఉన్నాది, ఆనాడు వాణిజ్య, వ్యాపార సముదాయలకు కేం ద్రంగా కళకళ ఆడిన ఈ ప్రాంతం, నేడు అని కోల్పోయి ఉనికి కోసం పోరాటం చేస్తూ వేలవేల పోతుందన్నారు. ఈ ప్రాంతంలో



జెకె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ తీయబోతున్నా సింగరేణి సంస్థ మా ప్రాంతానికి, ప్రజలకు ఇవ్వాలిసిన విషయాలను తమరి దృష్టికి తీసుకోరావటం జరుగు తుంది అని తమరు న్యాయం చేయాలిఅని వారినివిజ్ఞప్తి చేశారు. జెకె-5 కొనసాగింపు ఓసీలో ప్రభావితం అయ్యో ప్రతి కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలి. జెకె ఓసీ ప్రాజెక్ట్ ఇళ్లు కోల్పోతున్నా ప్రతి కుటుంబానికి ఒకే దగ్గర ఇంటి స్థలాలు కేటాయించాలి.జెకె ఓసీ ప్రాజెక్ట్ లో ప్రభావితం కానీ, భూపేష్ నగర్, శేషగిరి బస్తీ , క్వార్టర్స్ ప్రాంతాని రెవిన్యూ కు అప్పగించి తమరి ద్వారా పట్టాలు ఇవ్వాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నా (200యూనిట్ ఉచిత కరెంట్) గృహజ్యోతి పథకం క్వార్టర్స్ ఏరియాలో తక్షణమే వర్తించేలా చేయాలి. ప్రాజెక్ట్‌లో ప్రభావితం కానీ భూపేష్ నగర్, శేషగిరి బస్తీ ,క్వార్టర్స్ ఏరియాలో ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్, ఏర్పాటు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, నిర్మాణం చేయాలి.పంచాయతీలోని, భూపేష్ నగర్, శేషగిరి బస్తీ సొంత ఇళ్లు క్వార్టర్స్ రిపేర్ చేసుకొనే అవకాశం ఇవ్వాలి, గ్రామ పంచాయతీలో కామ్యూనిటీ హాల్‌నిర్మాణం చేయాలి,పంచాయతీ కి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చొరవ తీసుకోవాలి న్యాయం చేయాలని వారిని విజ్ఞప్తి చేశారు.సమస్యలు విన్న ఏమ్మెల్యే, మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సానుకూలంగా నిర్ణయం తీసుకుందామని అన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అల్వాల్, జనవరి 9(నినాదం):** మల్కాజిగిరిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు. మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ రామచంద్ర సిసి పిఎల్ దగ్గర మల్కాజ్గిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిఎన్వి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని భారీ కేకును కట్ చేసిన మైనంపల్లి వాణి. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారుగా 2000 మందికి అన్నదానం చేసాము. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు

### గుర్తుతెలియని వాహనం

## ఢీకొని భార్య మృతి

### భర్తకు తీవ్ర గాయాలు



**మునుగోడు, జనవరి 9 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ మండల పరిధిలోని గుర్తుతెలియని వాహనం ఢీకొని భార్య మృతి భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే,:దుబ్బాక నాగరాజు తండ్రి రాములు, వయస్సు (45 ) మరియు అతని భార్య సంతోష, వయస్సు( 35) లచ్చమ్మ గూడెం గ్రామం, నారాయణపురం మండలం, అను వారు తేదీ 08.01.2025 నాడు స్పెండర్ ప్లస్ బైక్ పై (ఏపీ 24 ఏడి 1579) కొయ్యలగూడెం గ్రామంలోని, గవర్నమెంట్ స్కూల్ లో తన కూతురి వద్దకు వెళ్లి చౌటుప్పల్ వస్తుండగా. మార్గమధ్యలో, మధ్యాహ్నం 12:45 సమయంలో కొయ్యలగూడెం శివారులోని వినాయకుని గుడి వద్దకు వచ్చేసరికి వెనకాల వస్తున్న! గుర్తు తెలియని వాహనం తన బైకు కు టక్కరి ఇవ్వగా అతడు, తన భార్య కిందపడిపోగ భార్యకు తలకు వెనుక భాగంలో మరియు ముందు భాగంలో బలమైన రక్త గాయాలు అయినవి, అతడికి ఎడమ మోచేతికి ఎడమ కాలుకి స్వల్ప గాయాలు కావడంతో వెంటనే అక్కడ ఉన్న స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించినారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన చికిత్స కొరకు హయత్ నగర్ సన్ రైస్ హాస్పిటల్ కి తరలించినారు, అక్కడ అతని భార్య చికిత్స పొందుతూ ,రాత్రి మృతి చెందడం జరిగింది. తేది: 09.01.2025 శుక్రవారం నాడు అతడి (నాగరాజు)ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కృష్ణ మాల్, తెలిపారు.

## వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయండి

### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం







**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 9 (నినాదం ):**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాఅదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత శాఖల అధికా రులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి డిఆర్ఓ హరిప్రియతో కలిసి సమావేశమయ్యారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణ తంత్ర దినోత్సవ వేడుకలకు కలెక్టరేట్ ప్రాం గణంలో రంగురంగు పూలతో స్టేజిని అందంగా ముస్తాబు చేయాలని జిల్లా ఉద్యానశాఖ, విద్యాశాఖ వారు విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వ యంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజల కోసం వేడుకలను తిలకించేందుకు వీలుగా ఉండేలా షామియానాలు (టెంట్లు), కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బిశాఖ అధికారులు ఈ విషయంలో పూర్తి బాధ్యత తీసుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవ వందనం, ప్రసంగానికి సమాచార శాఖ వారు మైకు పిఎ సిస్టం అమర్చాలన్నారు. వేడుకలు ముగి సేంత వరకు నిరంతరాయంగా విద్యుత్తు ఉండేలా చూడాలని విద్యుత్తు శాఖ వారిని ఆదేశించారు.కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల రాకపోకల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన పనులను చేయాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లోని గణతంత్ర వేడుకలు నిర్వహిం చేందుకు కలెక్టరేట్ ప్రాం గణాన్ని సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ విజయరేం దర్ రెడ్డి పరిశీలించారు.కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, సిపిఓ శేఖర్, ఉద్యాన శాఖాధికారి శ్రీధర్, ఎస్సి, బిసి సంక్షమ శాఖల అధికారులు వినోద్ కుమార్,ఝాన్సీరాణి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయి, సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాస్ రెడ్డి, పోలీస్, ఫైర్ శాఖల అధికారులు, తహాసీల్దార్లు పాల్గొన్నారు.

## శ్రీ సింగరాల మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి

### బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డి





**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండల కేంద్రంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ సింగరాల మల్లన్న జాతరకు జరుగుతున్న ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ బక్క కనకయ్యతో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఆదివారం రోజున సింగరాల మల్లన్న జాతర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లను చేస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా స్వామివారి జాతర ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. అంగరంగ వైభవంగా గ్రామస్తులందరూ స్వామివారికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లిస్తారన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారని తెలిపారు. స్వామివారి ఆలయం వెనకాల ఈశాన్యం భాగంలో స్వామివారి ఊట బావి ఉందని ఆ భావినీరు తాగిన వారికి అష్ట ఐశ్వర్యాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామస్తుల సహకారం మరియు వివిధ పార్టీల నాయకులందరూ కలిసి ఆలయ అభివృద్ధికి కృషిచేయడం అభినందనీయమన్నారు. స్వామివారి ఆలయంలో రాతికడప ఉండడం వలన ఇప్పటివరకు గ్రామంలో వడగళ్ల వర్షం కురువలేదని తెలిపారు. ఈ కార్యక్రమం లో భూపాల్ రెడ్డి, యాదిరెడ్డి, సత్యనారాయణ, ఎల్లారెడ్డి,నర్సింహారెడ్డి తిరుమల్, ఆంజనేయులు, స్వామి గౌడ్,వినయ్, మహేష్, నర్సింలు, కనకయ్య తదితరులు.

### సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా మైనంపల్లి

## జన్మదిన వేడుకలు



అల్వాల్, జనవరి 9 (నినాదం): అల్వాల్ 135 డివిజన్ కొత్త బస్తీ చౌరస్తా లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు 60 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ టీఎస్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా మైనంపల్లి హనుమంతరావు సతీమణి మైనంపల్లివాణి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి,కేక్ కట్ చేసి మైనంపల్లి హనుమంతరావుకుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేబుల్ శేఖర్, మంద బాల కృష్ణా రెడ్డి,అశోక్ రెడ్డి,తోట లక్ష్మకాంత్ రెడ్డి,పద్మా రావ్,సాయి కుమార్,శ్రీనివాస్ గౌడ్, జోసెఫ్, రాజేష్ గౌడ్,రఘు,బబిత, గాయత్రి,శశికళ, ఈగలావణ్య,పద్మ,కామేశ్వరి,లక్ష్మ, సరోజా మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోనే సల్మన్ రాజుకు

## నామినేట్ పదవి ఇవ్వాలి

### అన్ని క్రైస్తవ సంఘాలు డిమాండ్

**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** సిద్దిపేట జిల్లా రాష్ట్రంలో 119 నియోజవర్గంలో క్రిస్టియన్ సమాజం గోనే సాల్మన్ రాజుకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల కోసం ఆయన జీవితం అంకితం చేసిన వ్యక్తిని గత 30 సంవత్సరాల నుండి క్రైస్తవ సమాజం చైతన్య పరచడంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల్లో మొదటి వ్యక్తి గోనే అని ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం క్రైస్తవులు గుర్తు చేశారు. ఇప్పటికే ఎన్నో పదవులు చేపట్టాల్సిన వృత్తి కానీ ఆయన పదవుల కోసం కాక ప్రజల కోసం పనిచేస్తున్నారు. కావున ఆయన సేవలు క్రైస్తవ సమాజం మర్చిపోలేదని క్రైస్తవ సమాజం కోటి జనాభా ఉన్న మేము మాకు నాయకత్వం నాయకుడు లేడు కావున మా తరఫున సమాజం తరఫున పోరాటం చేయడానికి సమస్యలను పరిష్కరించడానికి మా నాయకుడు సల్మన్ రాజుకు వెంటనే చైర్మన్ పదవి ఇవ్వాలని దుబ్బాక నియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకపాత్ర పోషించిన సల్మన్ రాజుకు వెంటనే చైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దుబ్బాక నియోజకవర్గం క్రిస్టియన్ పాస్టర్లు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రెసిడెంట్ పాస్టర్ సత్యం పాస్టర్ మార్క్ పాస్టర్ నవీన్ పాస్టర్ జీవన్ రాజు తదితరులు పాల్గొన్నారు

### శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో

## ముగిసిన 27వ సమన్వయ్ వేడుకలు







**కుత్బుల్లాపూర్, జనవరి 9 (నినాదం):** శివ శివాని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్లో రెండు రోజుల పాటు జరిగిన 27వ సమన్వయ వేడుకలు గురువారం నాడు ఘనంగా ముగిశాయి. ఈ మేనేజ్మెంట్ ఫెస్ట్ లో 1500 మంది విద్యార్థులు పలు రాష్ట్రాల కళాశాలల నుండి పలు సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన 27వ సమన్వయ జనవరి 9న ఘనంగా ముగిసింది. ఈ వేడుకలలో మార్కెటింగ్, ఫైనాన్స్, హ్యూమన్ రిసోర్స్, వ్యూహాత్మక నిర్ణయాలు, బిజినెస్ క్విజ్ వంటి కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రెండవ రోజు ఫైనల్ రౌండ్లు, అవార్డు ప్రదాన కార్యక్రమం, వాలెడిక్టరీ వేడుకలతో ముగిసింది. విజేతలను సత్కరించి, వారి ప్రతిభను అభినందించారు.ఈ ఫెస్ట్ విద్యార్థులకు వాస్తవ పరిస్థితుల ఆధారంగా నేర్చుకునే అవకాశాన్ని కల్పించింది. ఈ కార్యక్రమానికి శ్రీకాంత్ బొడ్డు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గ్రోత్ లీడర్ సౌత్ రీజియన్ డబ్ల్యు టి డబ్ల్యూ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అయన మాట్లాడుతూ సమన్వయ వంటి మేనేజ్‌మెంట్ ఫెస్టులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, జట్టు సమన్వయం, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. తరగతి గదుల్లో నేర్చుకున్న సిద్ధాంతాలను వాస్తవ పరిస్థితుల్లో అన్వయించుకునే అవకాశాన్ని ఇలాంటి వేదికలు కల్పిస్తా యని తెలిపారు. తాను ఈ కళాశాల విద్యా ర్థిగా గడిపిన రోజుల్ని గుర్తు చేసుకుంటూ, ఈ సంస్థ తన వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాదిని వేసిందని తెలిపారు. ఈరోజు ఇదే వేదికపై ఆలుమ్నిగా చీఫ్ గెస్ట్‌గా నిలబడటం గర్వకారణమన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, నిరం తరం నేర్చుకుంటూ మార్పులకు అనుగు ణంగా ముందుకు సాగాలని, విఫలమయ్యే భయాన్ని జయించి నాయకత్వ బాధ్యతలు స్వీకరించాలని ఆయన సూచించారు. విజయం కేవలం బహుమతులతో కాకుండా, అనుభవాలు నేర్చుకున్న పాఠాలతో కొలవబడుతుందని అన్నారు. మొత్తం 13 ఈవెంట్లో విద్యార్థులు పలు సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక్క ఫార్మల్ ఈవెంట్ అండ్ ఒక్క ఇన్ఫార్మల్ ఈవెంట్ లో పాల్గొంటారు. ఈ ఈవెంట్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 12 వేలు రెండవ స్థానంలో నిలిచిన వారికి 6000 వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శ్రేష్ఠ - ది యంగ్ మేనేజర్ ఈవెంట్లో గెలుపొందిన ఐ సి బి ఎం కళాశాలకు చెందిన విద్యార్థికి యాభై వేలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచిన ఐసిబిఎం కు సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని బహుకరించారు. పాల్గొన్న ప్రతి విద్యార్థులకు ప్రశంసా పాత్రలను అందచేశారు. విద్యార్థుల సాంస్కృ తిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అండ్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి, వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, ఇంచార్జి డైరెక్టర్ డా. ఎన్ఆర్వైఎస్ చక్రవర్తి, సమన్వయ్ కోఆర్డినేటర్లు డా. పవన్ పటేల్, మాధవ్ మూర్తి , డా. పి గౌరీ కుసుమ , డా. కామేశ్వరి, కార్తీక్, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అలరించిన వర్డ్ అండ్ డీడ్ సంక్రాంతి సంబరాలు

**మిర్యాలగూడ జనవరి 9 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని వర్డ్ డీడ్ ప్రైమరీ స్కూల్ శాంతినగర్లో శుక్రవారం సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల రంగవల్లికలను రకరకాల రంగులతో అందంగా అలంకరిం చారు.వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణలో సందడిని నెలకొల్పారు. భోగిమంటలు, గంగిరెద్దుల ఆటపాటలు, గొబ్బెమ్మలు, పతంగులు ఎగుర వేసి విద్యా ర్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారనీ పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి.కలీమ్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన రంగవల్లికలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సుమలత, అన్నపూర్ణ, శిల్ప,నాజియా,షబానా, కరుణ, ఫర్జానా,నస్రీన్,రిజ్వానా, ఆసియా, నిఖిత, హబీబా,రాజశేఖర్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.




నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం





## ప్రజాకవిగా ప్రభవించిన

# అజరామరుడు అందెశ్రీ









ఉదయం ప్రారంభమైన నాల్గవ సాంకేతిక సదస్సుకు ఆచార్య డి. విజయలక్ష్మి అధ్యక్షత వహించి "అందెశ్రీ కవిత్వంలో భాషాభివ్యక్తి" అనే అంశం మీద ప్రసంగించారు. ఈ సెషన్ లో డా. బెల్లి యాదయ్య "అందెశ్రీ కవిత్వంలో ఉద్యమ స్ఫూర్తి", డా. తండు కృష్ణ కౌండిన్య "అందెశ్రీ కవిత్వంలో తాత్త్వికత", డా. బాశెట్టి లత "తెలంగాణ ముఖచిత్రం అందెశ్రీ పాట" అనే అంశాల మీద మాట్లాడారు.

ఐదవ సాంకేతిక సమావేశానికి ఆచార్య పి. వారిజా రాణి అధ్యక్షత వహించి "సినీ గేయం కవిగా అందెశ్రీ" అనే అంశంపై ప్రసంగించారు. ఈ సెషన్ లో ఆచార్య ఎన్. రజిని "అందెశ్రీ నిప్పుల వాగులోని ఉద్యమ స్ఫూర్తి", డా. పసునూరి రవీందర్ "అందెశ్రీ పాటలో ప్రయోగ వైచిత్రి" అనే అంశాల మీద మాట్లాడారు.









ఆరవ సాంకేతిక సమావేశానికి ఆచార్య త్రివేణి వంగరి అధ్యక్షత వహించి అందెశ్రీ కవిత్వంలో "ఆధ్యాత్మిక చింతన" అనే అంశం  మీద ప్రసంగించారు. ఈ సెషన్ లో డా. నెల్లుట్ల రామాదేవి "అందెశ్రీ రచనల వైవిధ్యం",  డా. కోయి కోటేశ్వరరావు "అందెశ్రీ గేయ కవిత్వంలో వస్తు వైవిధ్యం", ఆచార్య భూక్య తిరుపతి "లోకకవిగా అందెశ్రీ",  డా. ఎస్. రఘు "తెలంగాణ ఆత్మ గీతాకారుడు అందెశ్రీ", డా. బాణాల శ్రీనివాసరావు "అందెశ్రీ గేయాల్లో సామాజిక స్పృహ", డా. పి. విజయకుమార్ "మానవీయ విలువల స్ఫూర్తి పతాక అందెశ్రీ",  డా. డి. విజయకుమారి "అందెశ్రీ గేయాల్లో ప్రేమ తత్వం" అనే అంశాల మీద మాట్లాడారు.

### ఆధ్యాత్మిక హేతువాది అందెశ్రీ: ఆచార్య సి. కాశీం





**హైదరాబాద్, (నినాదం న్యూస్):**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని తెలుగు శాఖ ఆధ్వర్యంలో "అందెశ్రీ జీవితం, సాహిత్యం – సంవీక్షణం" అనే అంశం మీద గురు, శుక్రవారాలలో రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతం అయింది. సాయంత్రం సమాపన సమావేశంలో మొదటగా అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అక్షర శిల్పి అందెశ్రీ రాసిన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం" అనే తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సభలోని వారందరు సామూహికంగా ఆలాపించారు. సమాపన సమావేశానికి తెలుగు శాఖ అధ్యక్షులు, సదస్సు సంచాలకులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించి సదస్సు నివేదికను సమర్పించారు. అందెశ్రీ జీవితంతో కలిసి నడిచిన ఆత్మీయ వ్యక్తులు, సాహిత్యంతో పరిచయం ఉన్న సాహితీకారులు, సమకాలీన జీవన తాత్త్వికత గల వాగ్గేయకారులు, సాహిత్యాన్ని విశ్లేషంచగల కళాశాల అధ్యాపకులను ఆహ్వానించి "అందెశ్రీ జీవితం, సాహిత్యం" విద్యార్థులకు పరిచయం చేయాలనే తలంపుతో ఈ రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మాతృదేశం మీద ప్రేమను ప్రకటించిన కవులను గుర్తు చేసుకున్నారు. అటువంటి కోవలోకి అందెశ్రీ వస్తారని అన్నారు. తెలంగాణ అంతటా పరుచుకున్న పవిత్రాత్మను అందిపుచ్చుకొని అందెశ్రీ రాసిన పాట రాష్ట్ర గీతమై వెలుగొందుతుందని అన్నారు. "జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" అని గేయంలో ప్రతిపాదంలో సామాజిక, సాంస్కృతిక, సాహిత్య,  జానపద కళాజావళీలలో గల తెలంగాణ ఆత్మను వర్ణించారు. "ఆధ్యాత్మిక హేతువాది అందెశ్రీ" అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య సి. కాశీం పేర్కొన్నారు. సమాపన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అందెశ్రీ సాహిత్య జీవన తాత్త్వికతలో గల అనేక కోణాలను ఆవిష్కరించారు. అందెశ్రీ తో కలిసి ఉద్యమ యాత్ర కొనసాగించిన స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో లక్ష మంది హాజరైన మహాసభలో గద్దర్ అందెశ్రీ తో కలిసి వేదికను పంచుకున్న విషయాలను గుర్తు చేసుకున్నారు. అందెశ్రీ సాహిత్యం అక్షరంతో సంబంధం లేకుండా నిర్మాణమైందని అన్నారు. సాహిత్యంలో "అల్లడం, రాయడం" వంటి రెండు వారధులు ఉన్నాయని, అందులో గల అంతర్నిగూఢతను విశ్లేషించారు. "కథ మొదలా? కావ్యం మొదలా?" అనే అంశాన్ని సుదీర్ఘ చర్చకు పెట్టారు. పశువుల కాపరిగా, తాపీ మేస్త్రీగా, ఆకలితో అలమటించి దుర్భిక్ష జీవితాన్ని అనుభవించిన వ్యక్తిగా అందెశ్రీ ఎదిగారు. అటువంటి కవికి చుట్టంగా ప్రకృతియే నిలిచిందని అన్నారు. ప్రకృతిలోని లయాత్మకమై వ్యక్తీకరణ అందెశ్రీ పాటకు తోడైందని అన్నారు. అదేవిధంగా జానపద సాంగత్యం,  పండిత ప్రభావం అనేది అందెశ్రీ పాట గుణాన్ని నిర్మాణం చేసిందని అన్నారు. "అక్షరం లేని జ్ఞాన పాండిత్యం" అనేది అందెశ్రీ కవిత్వ ప్రత్యేకత అని అన్నారు. ఇలాంటి జ్ఞానం బండి యాదగిరి, సుద్దాల హన్మంతు, చరబండ రాజు, గద్దర్, గోరటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజలో ఉందని అన్నారు. ఉద్యమమే ఇలాంటి వ్యక్తులను రూపొందించుకుందని అన్నారు. ఒకనాటి కబీర్, వీరబ్రహ్మం, సిద్ధప్ప యోగి వంటివారు తమకున్న జ్ఞానాన్ని పంచుకొని తత్త్వ కవులుగా వెలుగొందారని గుర్తుచేశారు. "అందెశ్రీ రాసిన కొమ్మ చెక్కితే బొమ్మరా/కొలిచి మొక్కితే అమ్మరా", "చూడు తెలం గాణ/చుక్క నీరు లేనిదాన" వంటి గేయాల్లో ప్రాకృతిక ధర్మాన్ని తెలియజేశారు.  ఇటువంటి వారి మీద విస్తృత పరిశోధనలు జరగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సమాపన సమావేశంలో డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ గోనానాయక్, డా. నెల్లుట్ల రమాదేవి ప్రసంగించారు. ఈ సమావేశానికి డా. బాశెట్టి లత స్వాగతం పలుకగా; ఆచార్య భూక్య తిరుపతి వందన సమర్పణ చేశారు.ఈ సదస్సులో తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, ఆచార్య గోనానాయక్, ఆచార్య డి. విజయలక్ష్మి, ఆచార్య పి. వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, ఆచార్య భూక్య తిరుపతి, డాక్టర్ బాణల భుజంగ రెడ్డి, డా. విజయ కుమార్, డా. బాశెట్టి లత, డా. డి. విజయకుమారి, ఇతర శాఖల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ జాతీయ సదస్సు చివరగా జనగణమన జాతీయగీతంతో ముగిసింది.



**అందెశ్రీ జీవితం, సాహిత్యం - సంవీక్షణం** విజయవంతమైన జాతీయ సదస్సు